V3 NEWS
లక్ష్యం సమాజహితం

www.vishvambhara.com
తెలుగు దినపత్రిక
# విశ్వంభర
అక్షరం సాక్షిగా...
తెలంగాణ । ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 । సంచిక: 21 హైదరాబాద్ శుక్రవారం । 24-05-2024 పేజీలు: 8 । వెల: రూ॥ 5



Ln. డా॥ కాచం సత్యనారాయణ
M.A,MSW,PGDCJ,LLB



అది నకిరేకల్ నియోజకవర్గంలోని బ్రాహ్మణ వెల్లంల ఉదయసముద్రం ఎత్తిపోతల పథకం. ఫ్లోరైడ్ రక్కసికి తోడు సాగు నీరు లేక బీడు భూములుగా మారిన నకిరేకల్ నియోజకవర్గ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలనే సదుద్దేశంతో ఈ ప్రాజెక్టును ప్రారంభించారు. ఒక్కట్రెండు కాదు.. సరిగ్గా 16 ఏళ్లు పూర్తయ్యింది ఆ ప్రాజెక్టును ప్రారంభించి. కానీ నేటికీ అతీగతీ లేదు. ఈ పథకం కంటే ఏడెనకల ప్రారంభించిన కాళేశ్వరం ప్రాజెక్టు.. పరవళ్లు తొక్కుతోంది. ఉదయ సముద్రం ప్రాజెక్టు పరిధిలోని బీడు భూములకు మాత్రం చుక్క నీరు చేరిందిలేదు. మరీ ఇది పాలకుల పరిహాసమా.. అధికారుల నిర్లక్ష్యమా.. అన్నది దేవుడికే తెలియాలి. ఉమ్మడి పాలనలో కంటే స్వరాష్ట్రంలోనే ఈ ప్రాజెక్టు ఎక్కువ వివక్షతకు గురవుతోంది. పదేండ్ల బీఆర్ఎస్ కాలంలోనూ మొండిచేయ్యి ఎదురయ్యింది. కాంగ్రెస్ సర్కారు హయాంలోనూ అదే పరిస్థితి కన్పిస్తోంది. ఇది కావాలనే జరుగుతోందా.. లేదా పాలకుల్లో చిత్తశుద్ధి లోపించిందా అన్నది వారికే తెలియాలి. కేవలం రూ.450 కోట్లు కేటాయిస్తే.. ప్రాజెక్టు పూర్తవుతుందని అధికారులు చెబుతున్నారు. కానీ పాలకులు మాత్రం ఆ మాటలను చెవికెక్కించుకోవడం లేదు. ఇప్పటికే ఏపీలోని పోతిరెడ్డిపాడు వ్యవహారంతో అసలు ఈ ప్రాజెక్టు భవితవ్యంపైనే నీలినీడలు కమ్ముకున్నాయి. 16 ఏండ్లుగా సాగుతున్న ఉదయ సముద్రం ప్రాజెక్టుపై 'విశ్వంభర' ప్రత్యేక కథనం.

# ఉదయించని 'ఉదయ సముద్రం'

**రాజకీయ అస్త్రంగా బ్రాహ్మణవెల్లెంల ప్రాజెక్టు**

**16 ఏండ్లుగా సాగుతున్న పనులు**

**పూర్తయితే లక్ష ఎకరాలకు సాగునీరు**

**రూ.450 కోట్లు కేటాయిస్తే పూర్తి..**

**పెండింగ్ పనులపై మౌనం వహిస్తున్న నేతలు**

**విశ్వంభర, నల్లగొండ బ్యూరో:** లక్ష ఎకరాలకు సాగునీరందిస్తామని 2007 సెప్టెంబర్ 4వ తేదీన అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నార్కట్‌పల్లి మండలం బ్రాహ్మణవెల్లెంల గ్రామంలో ఉదయ సముద్రం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. 2008 సంవత్సరంలో పనులు చేసేందుకు అనుమతి పొందింది. ప్రాజెక్టు పూర్తి కోసం రూ. 561.96 కోట్లు, భూ సేకరణకు మరో రూ. 140 కోట్లు కేటాయించారు. హైదరాబాద్‌కు చెందిన మైటాస్ మెయిల్ కేబీఎల్ (జేవీ) సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని పనులను 2008లో ప్రారంభించారు. ప్రాజెక్టు ప్రారంభంలో పనులు వేగవంతంగా జరిగినా తర్వాత ఇసుక కొరత, భూసేకరణలో జాప్యం, వైఎస్ రాజశేఖర్ రెడ్డి మృతితో ప్రాజెక్టు పనులు నత్తకు నడక నేర్పుతున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఏఎంఆర్పీ, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు ప్రధాన కాల్వకు ఎగువ భాగాన మునుగోడుకు 10,270, నల్లగొం డకు 24,409, నకిరేకల్‌కు 62,477, తుంగతుర్తికి 2784 ఎకరాలకు సాగునీరందించే విధంగా ఈ ఉదయం సముద్రం ప్రాజెక్టు ప్రణాళికను సిద్ధం చేశారు. ఇందులో

మిగతా 2 లో



# ఢిల్లీని హస్తగతం చేసుకుంటాం

- లోక్‌సభ ఫలితాలు కొందరికి షాకిస్తాయి
- ఇండియా కూటమి అనుకున్న దాని కంటే ఎక్కువ సీట్లు
- తెలంగాణలో మెజార్టీ సీట్లు కాంగ్రెస్ ఖాతాలోకే..
- ఢిల్లీలో ఒక్క సీటు కూడా బీజేపీ గెలవదు
- ఢిల్లీ మీడియాలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

**విశ్వంభర, ఢిల్లీ:** లోక్‌సభ ఎన్నికల ఫలితాలు కొందరికి షాకిస్తాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ఈ కామెంట్స్ బీజేపీ నేతలను ఉద్దేశించి చేశారు. ఇవాళ ఢిల్లీలోని ఏపీ, తెలంగాణ భవన్‌లను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఈ కామెంట్స్ చేశారు. ఇండియా కూటమి అనుకున్న దాని కంటే ఎక్కువ సీట్లు గెలుస్తుందని రాహు ల్ జోస్యం చెప్పారు. ఢిల్లీలో ఏడుకి ఏడు సీట్లు ఇండియా కూటమి ఖాతా లో పడతాయని అన్నారు. ప్రజల మద్దతుతో అధికారంలోకి వచ్చిన మో డీ.. ఇప్పుడు రాజ్యాంగాన్ని మార్చుతానని అనడం ప్రజాస్వామ్యానికి మం చిది కాదని మండిపడ్డారు. నిరుపేదలకు అండగా ఉండే రిజర్వేషన్లను తొలగించే కుట్రకు బీజేపీ తెరలేపిందని రాహుల్ ఆరోపించారు.

మిగతా 2 లో



# ప్రధాని మోడీని చంపేస్తాం..

- ఎన్ఐఏ కంట్రోల్ రూమ్‌కు బెదిరింపు కాల్
- సీరియస్‌గా తీసుకున్న చెన్నై సైబర్ క్రైమ్ పోలీసులు
- హిందీలో మాట్లాడిన అగంతకుడు
- యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌కు ముప్పు
- యోగిని చంపేస్తామని మీడియా ఆఫీసుకు మెయిల్

2 లో..



# ఏ పనినైనా ధ్యానంగా చేస్తా

- సమాజంలో అసహనం, అసూయ పెరిగిపోతున్నాయ్
- ప్రస్తుత పరిస్థితుల్లో దేశానికి బుద్ధుని సందేశం ఎంతో అవసరం
- ధ్యాన మందిరం కోసం స్పెషల్ ఫండ్ విడుదల చేస్తా
- బుద్ధ పూర్ణిమ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి
- సికింద్రాబాద్‌లోని మహాబోధి బుద్ధ విహార్‌ను సందర్శించిన సీఎం

2 లో..

# తెలంగాణలో ఎవరికీ లేనంత భూమి నాకు ఉంది

- వేయేండ్ల వరకు తరగని ఆస్తి ఉంది
- మంచి పేరు ఉన్న నేను అవినీతి చేయాల్సిన అవసరం లేదు
- అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఎలాంటి అవినీతికి పాల్పడలేదు
- రాజకీయాల్లోకి రాకముందే విద్యాసంస్థలు పెట్టాను
- మంచితనంతోనే ఫేమస్ అవుతున్న..
- మేడ్చల్‌లో మీడియాతో మాజీ మంత్రి మల్లారెడ్డి కామెంట్స్



**విశ్వంభర, మేడ్చల్:** కబ్జాలు చేసే అవసరం తనకు లేదని మాజీ మంత్రి మల్లారెడ్డి అన్నారు. తనకు తెలంగాణలో ఎవరికీ లేనంత ల్యాండ్ బ్యాంక్ ఉందన్నారు. ఎంపీ, మంత్రి, ఎమ్మెల్యే అయ్యానన్నారు. ఇంత మంచి పేరు ఉన్న తనకు అవినీతి చేయాల్సిన అవసరం లేదన్నారు. బఫర్ జోన్ల కట్టినందుకే తన అల్లుడి కాలేజీలో కూల్చివేతలు చేశారన్నారు మల్లారెడ్డి. మేడ్చల్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. ఇటీవల వివాదం

మిగతా 2 లో



డ్రగ్స్ తీసుకున్న వారి లిస్ట్‌లో

# తెలుగు నటి

- అధికారికంగా ధ్రువీకరించిన బెంగళూరు సీపీ
- 103 మందిలో 86 మందికి డ్రగ్ పాజిటివ్
- హేమ రిలీజ్ చేసిన వీడియో పైనా దర్యాప్తు
- రోజుకో మలుపు తిరుగుతోన్న బెంగళూరు రేవ్ పార్టీ కేసు
- నటి హేమ పైనే అందరి అనుమానాలు?

2 లో..



# బీజేపీ హయాంలో హోల్‌సేల్ అవినీతి

**మోడీని గద్దె దించాలని ఇండియా మొత్తం చూస్తోంది**

- ఏపీ సీఎంను నిర్ణయించేది మోడీనే..
- సౌత్ ఇండియాలో బీజేపీ ఎక్కడా లేదు
- సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ

2 లో..

# సీఎం, భట్టి, ఉత్తమ్ వైట్ పేపర్‌లాంటి వాళ్లు

- మహేశ్వర్ రెడ్డి వారిపై ఇంక్ చల్లుతున్నారు
- ఆయన గుర్తింపు కోసం మరొకరి క్యారెక్టర్ తప్పు అంటారా..?
- రాష్ట్రంలో ఆర్ ట్యాక్స్, బీ ట్యాక్స్, యూ ట్యాక్స్ ఎక్కడ ఉన్నాయ్?
- ఉనికి చాటుకునేందుకే తప్పుడు ప్రచారాలు
- ఐదేళ్లపాటు కాంగ్రెస్‌దే అధికారం.. రేవంతే సీఎం
- గాంధీభవన్‌లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

2 లో..



# రేవంత్‌రెడ్డి తోక ముడిచాడు

- నా సవాల్‌ను స్వీకరించలేకపోయిన సీఎం
- కాంగ్రెస్ ప్రభుత్వం రివర్స్ గేర్‌లో వెళ్తోంది
- తీన్మార్ మల్లన్న సర్కార్‌ను ఎందుకు ప్రశ్నించడం లేదు
- ప్రశ్నించే గొంతుక, గోల్డ్ మెడలిస్ట్ రాకేశ్ రెడ్డిని గెలిపించండి
- మరిపెడ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సభలో హరీశ్ రావు ఫైర్

3 లో..



**నేటి చికెన్ ధరలు**

| | |
|---|---|
| ఫామ్ ధర | : రూ.140 |
| రిటైల్ | : రూ. 162 |
| స్కిన్ | : రూ. 235 |
| స్కిన్ లెస్ | : రూ.267 |



# ఏ పనినైనా ధ్యానంగా చేస్తా

**విశ్వంభర, సికింద్రబాద్ :** ధ్యానం ఒక పనిగా కాకుండా.. ప్రతి పనిని ధ్యానంగా చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బుద్ధ పూర్ణిమ వేడుకను పురస్కరించుకుని సికింద్రాబాద్‌లోని మహాబోధి బుద్ధ విహార్‌ను సీఎం రేవంత్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చదివితే రెండు లైన్ల మాదిరిగా అనిపించినా.. అర్థం చేసుకుంటే.. ప్రపంచ పరిజ్ఞానం అందులోనే ఇమిడి ఉందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రాజ్యం, అధికారం ఉన్నా.. వాటిని కాదని 29 ఏళ్ల వయసులో శాంతి కోసం బుద్ధుడు ఆలోచించారని గుర్తు చేశారు. రెండున్నర వేల సంవత్సరాలుగా బౌద్ధ సిద్ధాంతం నిలబడి ఉండటానికి కారణం అందులో ఉన్న గొప్పతనమేనని చెప్పారు. ఏ పనిని అయినా తాను ధ్యానంలా చేస్తానని రేవంత్ రెడ్డి తెలిపారు. అంతేకాదు.. ధ్యాన మందిరం కోసం స్పెషల్ డెవలప్ మెంట్ ఫండ్ నుంచి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుత పరిస్థితుల్లో దేశానికి బుద్ధుని సందేశం ఎంతో అవసరమని చెప్పారు. అందుకే ఒక పాఠశాలను నిర్వహించాలని తాను కోరుతున్నట్టు చెప్పారు. సమాజంలో అసహనం, అసూయ పెరిగిపోతున్నాయని.. స్పర్థలు, ఉద్వేగాలు పెరిగేలా వాతావరణం నెలకొని ఉందని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. వీటి నుంచి బయటకు రావాలంటే బుద్ధుని సందేశం అవసరమని తెలిపారు. బుద్ధిని ఆలోచనలు సమాజంలో ప్రతి ఒక్కరి దగ్గరకు చేరాల్సిన అవసరం ఉందన్నారు. దానికి అవసరమైన సహాయం వ్యక్తి గా, ప్రభుత్వ పరంగా చేస్తానని హామీ ఇచ్చారు.

# ఢిల్లీని హస్తగతం చేసుకుంటాం

(మొదటిపేజీ తరువాయి)

బీజేపీ పాలనలో పేదలకు ఒరిగిందేమి లేదని.. దేశం సంపదనంతా అదానీకే దోచి పెడుతున్నాడని ధ్వజమెత్తారు. ఇక తెలంగాణలో మెజార్టీ సీట్లు కాంగ్రెస్ ఖాతాలో పడతాయని రాహుల్ గాంధీ అన్నారు. ఢిల్లీలో ఒక్క సీటు కూడా బీజేపీకి దాని చెప్పారు. రాహుల్ చెప్పినట్టు ఇండియా కూటమి ఢిల్లీలో ఏడు సీట్లకు గెలుచుకుంటే అది పెద్ద సంచలనమే అవుతుంది. గత ఎన్నికల్లో బీజేపీ ఏడుకు ఏడు స్థానాలు గెలుచుకుంది. అయితే.. కేజ్రీవాల్ అరెస్ట్ బీజేపీకి ఢిల్లీలో పెద్ద దెబ్బ అవుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. కేజ్రీవాల్ అరెస్ట్ తర్వాత బీజేపీపై ఢిల్లీ ప్రజలు ఆగ్రహంగా ఉన్నారు. కేజ్రీవాల్ పాలనపై ఢిల్లీ ప్రజలు సంతృప్తిగా ఉన్నారు. దీంతో.. కేజ్రీవాల్ ను అరెస్ట్ చేయడాన్ని వారు అంగీకరించలేకపోతున్నారని విశ్లేషణలు ఉన్నాయి.

# ప్రధాని మోడీని చంపేస్తాం..

- ఎన్ఐఏ కంట్రోల్ రూమ్‌కు బెదిరింపు కాల్
- సీరియస్‌గా తీసుకున్న చెన్నై సైబర్ క్రైమ్ పోలీసులు
- హిందీలో మాట్లాడిన అగంతకుడు
- యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌కు ముప్పు
- యోగిని చంపేస్తామని మీడియా ఆఫీసుకు మెయిల్

విశ్వంభర, చెన్నై : భారత ప్రధాని నరేంద్ర మోదీని చంపేస్తామని గుర్తు తెలియని వ్యక్తి బెదిరింపులకు దిగాడు. తమిళనాడు చెన్నైలోని పురశైవాకంలో ఉన్న నేషనల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ(ఎన్ఐఏ) కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేసి ప్రధాని మోదీని హతమారుస్తానని బెదిరించాడు. ఈ నేపథ్యంలో ఎన్ఐఏ అధికారులు అప్రమత్తమయ్యారు. వెంటనే చెన్నై పోలీసులకు సమాచారం అందించారు. గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసిన నంబర్‌ను పోలీసులకు ఇచ్చారు. ఈ ఘటనపై చెన్నై సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

### నిందితుడిని గుర్తించే పనిలో పోలీసులు

గుర్తు తెలియని వ్యక్తి ప్రధాని మోదీని చంపేస్తానని హిందీలో మాట్లాడినట్లు తెలుస్తోంది. నిందితుడు ఏ ప్రాంతం నుంచి ఫోన్ చేశాడు? ఏ సిమ్ కార్డు వాడాడు? అనే విషయాలను తెలుసుకునే పనిలో చెన్నై సైబర్ క్రైమ్ పోలీసులు నిమగ్నమయ్యారు. కాగా, వాంటెడ్ క్రిమినల్స్‌ను పట్టుకోవడానికి నేషనల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ(ఎన్ఐఏ) పోలీసు కంట్రోల్ నంబర్స్‌ను ఇటీవల ప్రకటించింది. ఈ నెంబరుకు ఫోన్ చేసి ప్రధాని మోదీని హతమారుస్తానని గుర్తు తెలియని వ్యక్తి బెదిరింపులకు పాల్పడడం గమనార్హం.

### ప్రధాని మోదీ, యోగికి బెదిరింపులు

ప్రధాని నరేంద్ర మోదీ, ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను చంపుతానంటూ కొన్నాళ్ల క్రితం ఓ అంగంతుకుడు బెదిరించాడు. గుర్తు తెలియని ఆ వ్యక్తి ఉత్తర్‌ప్రదేశ్ నోయిడాలో ఉన్న ఓ మీడియా సంస్థకు ఈ మెయిల్ చేశాడు. ఆ మీడియా సంస్థ అధికారులు వెంటనే పోలీసులుకు సమాచారం అందించారు. దేశ ప్రధానినే చంపుతామని బెదిరింపులు రావడం వల్ల పోలీసులు ఈ కేసులు సీరియస్ గా తీసుకుని విచారణ చేపట్టారు.

# డ్రగ్స్ తీసుకున్న వారి లిస్ట్‌లో తెలుగు నటి

- అధికారికంగా ధ్రువీకరించిన బెంగళూరు సీపీ
- 103 మందిలో 86 మందికి డ్రగ్ పాజిటివ్
- హేమ రిలీజ్ చేసిన వీడియో పైనా దర్యాప్తు
- రోజుకో మలుపు తిరుగుతోన్న బెంగళూరు రేవ్ పార్టీ కేసు
- నటి హేమ పైనే అందరి అనుమానాలు?

**విశ్వంభర, హైదరాబాద్ :** కర్ణాటకలోని బెంగళూరు శివారు ప్రాంతంలో ఆదివారం రాత్రి జరిగిన ఓ రేవ్ పార్టీని అక్కడి పోలీసులు భగ్నం చేసిన సంగతి తెలిసిందే. ఆ పార్టీకి ఏపీ, బెంగళూరుకు చెందిన 100 మందికి పైగా ప్రముఖులు హాజరు కాగా, వారిలో సినీ రంగానికి చెందిన కొందరు నటులు, బుల్లితెర నటులు, మోడల్స్ ఉన్నట్లు పోలీసులు ఇదివరకే వెల్లడించారు. వీరితో పాటు 17 గ్రాముల ఎండీఎంఏ పిల్స్, కొకైన్ లాంటి మత్తు పదార్థాలు, అలాగే మెర్సిడెస్ బెంజ్, ఆడీ, జాగ్వార్ సహా 15 ఖరీదైన కార్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా పట్టుబడిన వారి రక్త నమూనాలు సేకరించి ఇటీవల వైద్య పరీక్షలకు పంపగా, 103 మందిలో 86 మందికి డ్రగ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్లు కర్ణాటక పోలీసులు నిర్ధారించారు. పలువురు నటుల రక్త నమూనాల్లోనూ మాదక ద్రవ్యాల ఆనవాళ్లను గుర్తించిన పోలీసులు, వారిలో తెలుగు నటి సైతం ఉన్నట్లు స్పష్టం చేశారు. పాజిటివ్ వచ్చిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

### డ్రగ్ తీసుకుంది నటి హేమేనా?

అయితే డ్రగ్స్ తీసుకున్నట్లుగా నిర్ధారణ అయిన వారిలో తెలుగు నటి ఉన్నారని వెల్లడించిన కర్ణాటక పోలీసులు, ఆమె పేరు మాత్రం బయటకు చెప్పలేదు. అయితే రేవ్ పార్టీ విషయం వెలుగులోకి రాగానే, అందులో తెలుగు నటి హేమ పాల్గొన్నారంటూ పలు వార్తా ఛానళ్లు ప్రసారం చేశాయి. వాటిపై స్పందించిన హేమ ఆ వార్తలను ఖండించారు. తాను ఆ పార్టీకి వెళ్లలేదని, హైదరాబాద్‌లోనే ఓ రిసార్ట్‌లో చిల్ అవుతున్నానంటూ ఓ వీడియో రిలీజ్ చేశారు. తప్పుడు వార్తలు ప్రసారం చేయొద్దంటూ మండిపడ్డారు. అయితే ఈ విషయంపై మీడియా సమావేశం ఏర్పాటు చేసిన బెంగళూరు నగర పోలీస్ కమిషనర్ బి.దయానంద్, రేవ్ పార్టీలో నటి హేమ పాల్గొన్నారని స్పష్టం చేశారు. తాను బెంగళూరు పార్టీకి వెళ్లలేదంటూ ఆమె రికార్డు చేసిన వీడియో ఎక్కడ తీశారో దానిపైనా దర్యాప్తు చేస్తున్నామని వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే తాజాగా డ్రగ్ పాజిటివ్ వచ్చిన వారిలో ఆ నటి హేమే అయ్యి ఉంటారని జోరుగా చర్చ నడుస్తోంది.

# రాజకీయ అస్త్రంగా బ్రాహ్మణవెల్లెంల ప్రాజెక్టు

(మొదటిపేజీ తరువాయి)

మునుగోడు నియోజక వర్గంలో 10,270, నల్లగొండలో 24,469, నకిరేకల్ నియోజకవర్గంలోని నార్కట్‌పల్లిలో 33,733, చిట్యాలలో 5595, రామన్నపేటలో 2496, కట్టంగూరులో 20,614, శాలిగౌరారంలో 2784లో 107 గ్రామాలకు సాగునీటితో పాటు తాగునీరందించడం ఈ ప్రాజెక్టు లక్ష్యం. అయితే గత బీఆర్ఎస్ హయాంలో 2023 ఎన్నికల ముందు ఏదో హడావిడిగా ట్రయల్ రన్ చేసినప్పటికీ నీటి విడుదల మాత్రం కలగానే మిగిలిపోయింది.

### రూ.450 కోట్లు కేటాయిస్తేనే..

ఎమ్మార్పీ(ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు) ద్వారా కృష్ణా నీటిని తరలించి నల్లగొండ పట్టణ శివారు(పానగల్)లో ఉదయ సముద్రం ప్రాజెక్టులో నింపాల్సి ఉంది. అక్కడి నుంచి నీటిని ఎత్తిపోతల ద్వారా నార్కట్‌పల్లి మండలం లోని బ్రాహ్మణ వెల్లెంల రిజర్వాయర్‌కు చేరుస్తారు. అక్కడి నుంచి కుడి, ఎడమ ప్రధాన కాల్వల ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందించాలనేది ప్రాజెక్టు సంకల్పం. అయితే పానగల్ ఉదయ సముద్రం నుంచి బ్రాహ్మణవెల్లెంల ఎత్తిపోతల పథకం వరకు నీటిని చేర్చేందుకు 6.900 కిలోమీటర్ల పొడవు అప్రోచ్ కెనాల్, మరో 10.625 కిలోమీటర్ల మేర సొరంగం తవ్వాలి. అయితే ఇందులో అప్రోచ్ కెనాల్ 6.900 కిలోమీటర్లు, సొరంగ మార్గం 10.625కిలోమీటర్లు పూర్తయ్యింది. అయితే సొరంగ మార్గానికి సంబంధించి లైనింగ్ పనులు అసంపూర్తిగా మిగిలిపోయాయి. ఈ లైనింగ్ పూర్తయితేనే నీటిని విడుదల చేసే అవకాశం ఉంటుంది. కానీ ఇప్పటివరకు కేవలం మూడు కిలోమీటర్ల మేర మాత్రమే లైనింగ్ పనులు పూర్తి కాగా, మరో ఏడు కిలోమీటర్లకు పైగా లైనింగ్ పనులు చేయాల్సి ఉంది. దీనికితోడు కాల్వలు, డిస్ట్రిబ్యూటరీల నిర్మాణంలో పెండింగ్ పనులు, పంప్ హౌజ్ ఆగ్జిలరీ పనులు చేయాల్సి ఉంది. పంప్‌హౌజ్ నుంచి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వరకూ 1.120 పొడవుతో సొరంగం డెలివరీ మెయిన్స్ సిస్టర్న్ పనులు చివరి దశకు చేరుకున్నాయి. బ్రాహ్మణ వెల్లెంలలో 0.302 టీఎంసీల సామర్థ్యంతో నిర్మిస్తున్న బ్యాలెన్సింగ్ పనులు చివరి దశలో ఉన్నాయి. ఈ పనులు చేసేందుకు రూ.200 కోట్లు, భూసేకరణకు రూ.250 కోట్లు.. మొత్తంగా ప్రాజెక్టు పూర్తయ్యేందుకు రూ.450 కోట్లు అవసరం తప్పనిసరిగా మారింది.

### ఆగిన భూసేకరణ.. రూ.200 కోట్లు ఇస్తేనే..

ఉదయసముద్రం ఎత్తిపోతల పథకానికి, డిస్ట్రిబ్యూటరీలు, కాల్వల నిర్మాణం కోసం 3880 ఎకరాలు అవసరం.



అందులో ఇప్పటివరకు కేవలం 1379 ఎకరాలు మాత్రమే సేకరించారు. నిధుల కొరత నేపథ్యంలో భూసేకరణ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారిపోయింది. గతంలో సేకరించిన భూమికే ఇప్పటివరకు పూర్తిస్థాయిలో పరిహారం చెల్లించకపోవడం గమనార్హం. ప్రాజెక్టు మొత్తం పూర్తి కావాలంటే.. మరో 2500 ఎకరాల భూమిని సేకరించాల్సిన అవసరం ఉంది. ఈ భూమి సేకరించాలంటే.. ఎటూ లేదన్న మరో రూ.250 కోట్లు అవసరమని అధికారులు గుర్తించారు.

### పోతిరెడ్డిపాడుతో ప్రాజెక్టు భవితవ్యం ఆగమ్యగోచరం..

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటికే నిర్మించిన పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు సామర్థ్యం పెంచడం వల్ల బ్రాహ్మణ వెల్లెంల ఉదయ సముద్రం ప్రాజెక్టు భవితవ్యం ప్రశ్నార్థకంగా మారనుంది. కేవలం కృష్ణా నది మిగులు జలాలపై ఆధారపడి నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టు కేవలం చరిత్రలో మిగిలిపోయే పరిస్థితి ఏర్పడింది. ఎందుకంటే.. శ్రీశైలం నుంచి రాయలసీమకు కృష్ణా నీటిని తీసుకెళ్లేందుకు ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. శ్రీశైలం జలాశయంలో854 అడుగుల నీరు ఉంటేనే నల్లగొండ ఎమ్మార్పీకి నీళ్లు అందుతాయి. లేకుంటే ఈ ప్రాజెక్టుకు నీరు అందడం గగనంగా మారుతుంది. అయితే దీనివల్ల ఏఎమ్మార్పీ నికర జలాలపై ఆధారపడిన ప్రాజెక్టులపై తీవ్ర ప్రభావం పడనుంది.

### ఉమ్మడి జిల్లా నిండా ఉద్ధండులే..

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రాజెక్టులన్నీ పెండింగ్‌లో ఉన్నాయి. ఏండ్లు గడుస్తున్నా.. అవి ముందుకు సాగడం లేదు. పేరుకు మాత్రం ఉమ్మడి పాలనా కాలం నుంచి జిల్లాలో ఉద్ధండ నేతలే ఉన్నారు. కానీ ప్రాజెక్టులను పూర్తి చేయించే విషయంలో వారంతా జీరోలుగానే మారారనే చెప్పాలి. ఎస్ఎల్‌బీసీ మొదలు.. గంధమల్ల ప్రాజెక్టు వరకు అంతా పెండింగ్‌లోనే ఉండడం గమనార్హం. ఉమ్మడి రాష్ట్రంలో నుంచి మంత్రులుగా, ఆయా రాజకీయ పార్టీలో కీలక నేతలుగా అనేక మంది ఉన్నారు. వారెవరూ ప్రాజె క్టులను పూర్తిచేయించడంలో తమదైన ముద్ర వేయిం చలేకపోయారనేది అక్షర సత్యం. ఉమ్మడి పాలనలో హెూమంత్రిగా పనిచేసిన కుందూరు జానారెడ్డి, ప్రస్తుత టీపీసీసీ అధ్యక్షుడు, అప్పటి రాష్ట్రమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, రాంరెడ్డి దామోదర్ రెడ్డిలు మంత్రులుగా పనిచేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రి, టీఆర్ఎస్ పార్టీ కీలక నేతగా వ్యవహరించే గుంట కండ్ల జగదీష్ రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన మండలి విప్ కర్నె ప్రభాకర్, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతలు ప్రాజెక్టుల నిర్మాణంపై నోరు మెదప లేదు. తాజాగా కాంగ్రెస్ సర్కారులో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యలు సైతం ప్రాజెక్టులను పూర్తి చేయడంపై ఇప్పటికీ క్లారిటీ ఇవ్వడం లేదు. ఇదిలావుంటే.. ప్రాజెక్టు ఉన్న నకిరేకల్ నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులది అదే పరిస్థితి. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం తదితరులంతా ఈ నియో జకవర్గానికి చెందిన వారు కావడం గమనార్హం. అయితే బ్రాహ్మణవెల్లెంల ప్రాజెక్టుపై మొదటి నుంచి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి తీవ్రంగా ప్రయత్నిస్తూనే ఉన్నారు. అవకాశం చిక్కినప్పుడల్లా ప్రాజెక్టు పెండింగ్ పనులపై తన గళాన్ని విన్పిస్తూనే ఉన్నారు. కానీ ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు హయాంలోనైనా ఉదయ సముద్రం ఉదయిందా..? లేక ఎప్పటికీ అస్తమిం చకుండానే మిగిలిపోతుందా..? అన్నది వేచి చూడాల్సిందే.

# సీఎం, భట్టి, ఉత్తమ్ వైట్ పేపర్‌లాంటి వాళ్లు

- మహేశ్వర్ రెడ్డి వారిపై ఇంక్ చల్లుతున్నారు
- ఆయన గుర్తింపు కోసం మరొకరి క్యారెక్టర్ తప్పు అంటారా..?
- రాష్ట్రంలో ఆర్ ట్యాక్స్, బీ ట్యాక్స్, యూ ట్యాక్స్ ఎక్కడ ఉన్నాయ్?
- ఉనికి చాటుకునేందుకే తప్పుడు ప్రచారాలు
- ఐదేళ్లపాటు కాంగ్రెస్‌దే అధికారం.. రేవంతే సీఎం
- గాంధీభవన్‌లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**విశ్వంభర, హైదరాబాద్ :** తెలంగాణలో బీజేపీ, బీఆర్ఎస్ ఉనికి చాటుకోవడానికి కాంగ్రెస్‌పై తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మండిపడ్డారు. ఆర్ ట్యాక్స్, బీ ట్యాక్స్, యూ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని తెలంగాణ ప్రభుత్వం బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తప్పుడు ఆరోపణలు ఇకనైనా ఆపాలని అన్నారు. ఈ రెండు పార్టీలను ప్రజలు నమ్మడం లేదు కనుక.. కాంగ్రెస్ పార్టీలో ఏదో జరుగుతోందని ప్రచారం చేస్తున్నాని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు వైట్ పేపర్ లాంటి వారని అన్నారు. అలాంటి వారిపై మహేశ్వర్ రెడ్డి కావాలనే ఇంక్ చల్లుతున్నారని ధ్వజమెత్తారు. గుర్తింపు కోసం ఒకరి క్యారెక్టర్‌ను తప్పుగా చిత్రీకరించడం మానుకోవాని మహేశ్వర్ రెడ్డికి జగ్గారెడ్డి హితవు పలికారు. ఉత్తమ్ ఆచితూచి అడుగులు వేసే వ్యక్తి అని.. ఆయన ఎవరి ట్రాప్‌లోనూ పడరని చెప్పారు. కావాలనే ఉత్తమ్‌ను బీజేపీ టార్గెట్ చేస్తుందని మండిపడ్డారు. మరోవైపు సీఎం పదవిపై కూడా జగ్గారెడ్డి క్లారిటీ ఇచ్చారు. ఐదేళ్లపాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని.. రేవంతే సీఎంగా ఉంటారని స్పష్టం చేశారు. సీఎం మార్పుపై ఎవరెన్ని ప్రచారాలు చేసినా.. అవన్ని అబద్దాలేనని జగ్గారెడ్డి తేల్చి చెప్పారు. రోజుకో ట్యాక్స్ పేరుతో మాట్లాడుతున్న మహేశ్వర్ రెడ్డి ఆయన దగ్గర ఏమైనా ఆధారాలు ఉంటే మీడియాకు సమర్పించాలని డిమాండ్ చేశారు. ఆధారాలు లేని ఆరోపణలతో కాంగ్రెస్ పార్టీని తక్కువ చేయాలని చూస్తే ఊరుకోమని జగ్గారెడ్డి వార్నింగ్ ఇచ్చారు.

# మొక్కులు తీర్చుకున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**విశ్వంభర, పూడూరు:** మండల పరిధిలోని రాకంచెర్ల గ్రామంలో మాజీ సర్పంచ్ కమ్లి బాయ్ పెంటయ్య ఆధ్వర్యంలో రాకంచెర్ల యోగానంద లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో కార్యక్రమం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేందర్, డిసిసి కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆనందం, వెంకట్ దాస్, భాస్కర్, గోపాల్, రాములు, తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటో గ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిజన్మదిన సందర్భంగా హైదరాబాద్ లోని మంత్రి నివాసంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న నల్గొండ పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు యామ మురళి నల్లగొండ అశోక్ ఇంతియాజ్ అలీ

– విశ్వంభర, నల్లగొండ

# తెలంగాణలో ఎవరికీ లేనంత భూమి నాకు ఉంది

(మొదటిపేజీ తరువాయి)

జరిగిన ల్యాండ్ 14 ఏళ్ల క్రితం కొనుగోలు చేశామన్నారు. లక్ష్మణ్ కుమార్ తప్పుడు పత్రాలతో తన భూమిని తీసుకోవాలని ప్లాన్ చేస్తున్నారన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని తాను ఎలాంటి అవినీతికి పాల్పడలేదన్నారు. రాజకీయాల్లోకి రాకముందే తనకు విద్యాసంస్థలు ఉన్నాయన్నారు. వేయేండ్ల వరకు తరగని ఆస్తి ఉందన్నారు. తనపై అసలు ఆరోపణలు లేవనన్నారు. మంచితనంతోనే ఫేమస్ అవుతున్నానన్నారు. తన సమస్యల పరిష్కారం కోసమే కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌ను కలిశానన్నారు. రేవంత్ రెడ్డిని కూడా కలుస్తానన్నారు. అధికారంపై తనకు మోజు లేదన్నారు. కేటీఆర్ చేసిన అభివృద్ధి కారణంగానే హైదరాబాద్ లో బీఆర్ఎస్ మెజార్టీ అసెంబ్లీ సీట్లను సాధించిందన్నారు. బీఆర్ఎస్ కు 5–8 ఎంపీ సీట్లు వస్తాయన్నారు. వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేయనని స్పష్టం చేశారు. కాలేజీలు నడుపుకుంటూ.. ప్రజా సేవ చేస్తానని చెప్పారు.



# బీజేపీ హయాంలో హెూల్‌సేల్ అవినీతి

- మోడీని గద్దె దించాలని ఇండియా మొత్తం చూస్తోంది
- ఏపీ సీఎంను నిర్ణయించేది మోడీనే..
- సౌత్ ఇండియాలో బీజేపీ ఎక్కడా లేదు
- సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**విశ్వంభర, విజయవాడ :** కేంద్రంలోని మోడీ ప్రభుత్వంపై సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ తీవ్ర విమర్శలు చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 400 సీట్లు వస్తాయని మోడీ ధీమాతో ఉన్నారు.. మోడీని గద్దె దించాలని ఇండియా మొత్తం చూస్తోందని విమర్శించారు. అసలు సౌత్ ఇండియాలో బీజేపీ ఎక్కడా లేదని అన్నారు. బీజేపీ హయాంలో హెూల్‌సేల్ అవినీతి జరిగిందని కీలక ఆరోపణలు చేశారు. ఈసారి ఏపీ ఎన్నికల్లో అక్రమాలకు బాధ్యులుగా ఈసీ ఉన్నతాధికారులను మార్చింది కానీ కింది స్థాయిలో మొత్తం వైసీపీ సామ్రాజ్యమే ఉందని వెల్లడించారు. అలాగే ఎన్నికల తర్వాత హింసాత్మక ఘటనలు చోటు చేసుకుంటున్నా సీఎం జగన్, విపక్ష నేత చంద్రబాబు విదేశాలకు వెళ్లిపోవడాన్ని నారాయణ తీవ్రంగా తప్పుబట్టారు. వీరి ప్రవర్తన బాధ్యతా రాహిత్యంగా ఉందని ఆరోపించారు. ఈసారి ఫలితాలు తారుమారు అయ్యే అవకాశం ఉందన్నారు. అలాగే ఈసారి రాష్ట్రానికి ముఖ్యమంత్రి ఎవరు కావాలనేది కూడా ప్రధాని మోడీయే నిర్ణయిస్తారని నారాయణ షాకింగ్ కామెంట్స్ చేశారు. తద్వారా జగన్ అయినా, చంద్రబాబు అయినా ప్రధాని మోడీ దయతోనే సీఎం కావాల్సి ఉంటుందని పరోక్షంగా వ్యాఖ్యానించారు.

# రేవంత్‌రెడ్డి తోక ముడిచాడు

## నా సవాల్‌ను స్వీకరించలేకపోయిన సీఎం

## కాంగ్రెస్ ప్రభుత్వం రివర్స్ గేర్‌లో వెళ్తోంది

- తీన్మార్ మల్లన్న సర్కార్‌ను ఎందుకు ప్రశ్నించడం లేదు
- ప్రశ్నించే గొంతుక, గోల్డ్ మెడలిస్ట్ రాకేశ్ రెడ్డిని గెలిపించండి
- మరిపెడ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సభలో హరీశ్ రావు ఫైర్



**విశ్వంభర, మహబూబాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఆరు నెలలైనా ఒక్క జాబ్ నోటిఫికేషన్ రాలేదని, మెగా డీఎస్సీ లేదని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. గురువారం మహబూబాబాద్ జిల్లా మరిపెడలో జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. ఎక్కడ మీరు చెప్పిన 2 లక్షల ఉద్యోగాలు అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో జరిగిన రిక్రూట్మెట్లను మీ ఖాతాలో వేసుకున్నారని, అన్నీ వండాక వడ్డించి అంతా మీ ఘనత అని చెప్పుకుంటున్నారని విమర్శించారు. నూరు అబద్దాలు చెప్పి గద్దెనెక్కు అన్నదే కాంగ్రెస్ రాజకీయం అని మండిపడ్డారు. పాలేందో నీళ్లేందో తెలిపోయిందని, వద్దురా ఈ కాంగ్రెస్ పాలన అని ప్రజలు మొత్తుకుంటున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని హరీశ్ రావు విమర్శించారు. వడ్లకు బోనస్ కాదు కదా అసలు వడ్లే కొనడం లేదని, రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ ప్రభుత్వం రివర్స్ గేర్లో వెళ్తోందని, మంచి నీళ్లు, కరెంటు, పథకాలు బంద్ అయ్యాయన్నారు. వందరోజుల్లో ఆరు గ్యారంటీలను, 13 హామీలపే అమలు చేస్తామని బాండు పేపర్ రాసిచ్చి మోసం చేశారని, రేవంత్ రెడ్డి పాలనలో అన్నీ తిట్లు, దేవుళ్లపై ఒట్లు మిగిలాయని ఎద్దేవా చేశారు. నాకు ఎమ్మెల్యే పదవికంటే ప్రజల సంక్షేమమే ముఖ్యమన్నారు. ఎన్నికల హామీలను ఆగస్ట్ 15 లోగా అమలు చేస్తే రాజీనామా చేస్తానని సవాల్ చేశానని, కానీ రేవంత్ దీన్ని స్వీకరించకుండా తోక ముడిచారని హరీశ్ రావు ఎద్దేవా చేశారు. నిరుద్యోగ భృతి, డీఎస్సీ, జాబ్ కేలెండర్ ఎగ్గొట్టడంపై తీన్మార్ మల్లన్న ప్రభుత్వాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిరుద్యోగులు, ఉద్యోగులు ప్రశ్నించే గొంతుక, గోల్డ్ మెడలిస్ట్ అయిన రాకేశ్ రెడ్డిని గెలిపించాలని కోరారు. కేసీఆర్ గిరిజనులకు ఇచ్చిన 10 శాతం రిజర్వేషన్లను రద్దు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని, మనం మేల్కొని కొట్లాడకపోతే రిజర్వేషన్లు పోతాయని హెచ్చరించారు. ఈ రిజర్వేషన్ల వల్ల గిరిజన బిడ్డలు డాక్టర్లు, ఇంజినీర్లు అయ్యారని అన్నారు. గిరిజన మేధావులు మేల్కొవాలని పిలుపునిచ్చారు.




# '10'లో విద్యార్థుల ప్రతిభ హర్షనీయం

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**విశ్వంభర, నారాయణఖేడ్ మే 23:** కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తున్నారని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం మెదక్ పట్టణంలోని హెచ్ కన్వెన్షన్ హాల్ లో పదవ తరగతిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన బాల బాలికలకు కెరీర్ గైడెన్స్ పై అవగాహన, అభినందన సభకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి ఫలితాల్లో 400 మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి మెదక్ జిల్లాకు రాష్ట్ర వ్యాప్తంగా మంచి పేరు తేవడం గర్వకారణం కొనియాడారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ఉన్నత స్థాయి ఫలితాలు సాధించేలా కృషి చేసిన ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులను కలెక్టర్ అభినందించారు. ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు 10 జీపీఏ సాధించడమే లక్ష్యంగా ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. విద్యార్థి కెరీర్‌ను నిర్దేశించే కీలకమైన గైడెన్స్ ఎంతో అవసరమని అన్నారు. అనంతరం 10/10 ,9.8 , 9.5 సాధించిన విద్యార్థులను మెమొంటో సర్టిఫికెట్లతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, మానిటరింగ్ అధికారి సాధు సుదర్శన్, ఎంఈఓలు నీలకంఠం, బుచ్చా నాయక్, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, జిల్లాలోని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు, జిల్లా పీఆర్టీయూ ప్రధాన కార్యదర్శి సుంకరి కృష్ణ , మల్లారెడ్డి, వరప్రసాద్, అంజగౌడ్ పాల్గొన్నారు.

# కలకత్తా హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

## ఓబీసీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్
## సీఎం మమతా బెనర్జీకి వ్యతిరేకంగా నిరసన




**విశ్వంభర, అంబర్ పేట మే 23:** పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ నేతృత్వంలో వేసిన పిటీషన్ కు వ్యతిరేకంగా తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వానికి కలకత్తా హైకోర్టు సంచలన తీర్పు ఇచ్చిందని, ఓబీసీలో క్లాసులు కొట్టి వేసిన తీర్పును స్వాగతిస్తున్నామని బీజేపీ జాతీయ ఓబీసీ మోర్చా డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. గురువారం ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో అంబర్ పేట అలీ కేఫ్ చౌరస్తాలోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద మమత బెనర్జీకి వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. 2010 నుంచి రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన అన్ని ఓబీసీ ధృవపత్రాలను రద్దు చేస్తూ తీర్పు ఇచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు గౌతమ్‌రావు, కార్పొరేటర్లు అమృత, కన్నె ఉమా రమేష్‌యాదవ్, జాతీయ కార్యవర్గ సభ్యుడు పూసరాజు, నందనం దివాకర్, కృష్ణ గౌడ్, సంజయ్, శ్యాం రాజ్, వినోద్ యాదవ్, మల్లేష్ రాజేష్, వెంకటేష్ గౌడ్, చుక్క జగన్, కన్నా ఈశ్వర్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు(ఎం)లో ఎంపీడీఓ సమీక్ష

**విశ్వంభర, ఆత్మకూరు(ఎం) మే 23 :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పరిషత్ కార్యాలయంలో మండలాభివృద్ధి అధికారి ఎండీ నిరంజన్ వలీ పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ.. గ్రీన్ ప్లాంటేషన్, స్వచ్ఛ భారత్ పైన గ్రామాల్లో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించి వ్యక్తి గత మరుగుదొడ్లు లేనివారిని, ఇంకుడు గుంతలు లేనివారిని గుర్తించాలన్నారు. గ్రామాల్లో పారంఫండులను, ఫిష్ ఫండ్సను ఏర్పాటు చేయాలన్నారు. పని ప్రదేశంలో పని ముగిసిన అనంతరం కూలీలా హాజరును చదివి విన్పించాలని అదేశించారు. పూర్తిగా ఏఫ్ఏల పైన వదిలేయకుండా వారంలో ఒకటి రెండు సార్లు మస్టర్ రోల్ చేయాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ జులూరు పద్మావతి, ఉపాధి హామీ ఏపీఓ బోడిగే రమేష్, ఈసీ సుంకరి శ్రీనివాస్, టీఏలు పాల్గొన్నారు.

# నూతన చట్టాల మీద పరిజ్ఞానం కలిగి ఉండాలి

## సిపి తరుణ్ జోషి ఐపిఎస్




**విశ్వంభర, బడంగ్ పేట్ :** జులై ఒకటవ తేదీ నుంచి అమలులోకి రానున్న భారత ప్రభుత్వ నూతన నేరన్యాయ చట్టాల–2023 ద్వారా మనదేశం అంతర్గత భద్రతలో నూతన అధ్యాయాన్ని ప్రారంభించనుందని రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి అన్నారు. గురువారం బాలాపూర్‌లోని ఆర్‌సిఐ కేంద్రంలో జూలై ఒకటవ తేదీ నుంచి భారత ప్రభుత్వ నూతన నేరన్యాయ చట్టాలు–2023 అమలులోకి రానున్న నేపథ్యంలో పలు కేసుల దర్యాప్తు, విచారణలో పాటించవలసిన నూతన విధానాల పై రిటైర్డు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాములు పోలీసు సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి మాట్లాడుతూ మనదేశం స్వతంత్ర దేశంగా మారిన తర్వాత కూడా వలస పాలన నాటి న్యాయ చట్టాల ప్రకారమే నేరన్యాయ వ్యవస్థ, శాంతి భద్రతల పరిరక్షణ వ్యవస్థ నిర్వహించడం జరుగుతోందని గుర్తు చేశారు. ఇన్నేళ్లలో భారత న్యాయ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొందని, అవసరాన్ని బట్టి ప్రజా భద్రత కోసం ఎన్నో చట్టాల రూపకల్పన జరిగిందని పేర్కొన్నారు. ఇప్పుడు అమలులోకి రానున్న నూతన చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధ్యయనం మనదేశ శాంతిభద్రతల పరిరక్షణలో ఒక మైలురాయి అని తెలిపారు. అమలులోకి రానున్న నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు విధానాలు, విచారణ పద్ధతులలో మార్పు వస్తుందని, ప్రజలకి మరింత సమర్థవంతంగా సేవలు అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. రాచకొండ పరిధిలోని అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది నూతన నేరన్యాయ చట్టాలలోని అంశాల మీద సంపూర్ణ అవగాహన పరిజ్ఞానం కలిగి ఉండాలన్నారు. భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం లకు సంబంధించిన పలు చట్టాల న్యాయశాస్త్ర గ్రంధాలను రాచకొండ కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లకు, డిసిపిలు, అదనపు డీసీపీలు, ఏసిపిలు, ఇతర పోలీసు విభాగాలకు అందించడం జరిగిందని, ప్రతి ఒక్కరు పూర్తి శ్రద్ధతో నూతన అంశాలను నేర్చుకోవాలని ఆదేశించారు. ఇంతకాలం పాటిస్తున్న పాత విధానాలలో నూతన చట్టాలకు విరుద్ధమైన వాటిని ఎట్టిపరిస్థితుల్లోనూ పాటించకూడదని, నూతన సెక్షన్ల ప్రకారం మాత్రమే వివిధ రకాల కేసులను నమోదు చేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకూ అమలులో ఉన్న విధానాలను నూతన చట్టాలు పూర్తిగా మార్చడం లేదని, ప్రస్తుత సమాజాన్ని మరియు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కేసుల నమోదు తీరు, శిక్షలు, విచారణ పద్ధతులను వేగవంతం చేయడానికి అవసరమైన మేరకు కొన్ని అంశాలను ఈ నూతన నేరన్యాయ చట్టాలలో మార్చడం జరిగిందని తెలిపారు. ప్రతి స్టేషన్ లోను సిబ్బందితో నూతన చట్టాలకు సంబంధించిన అంశాల మీద అంతర్గత శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ నూతన నేరన్యాయచట్టాల మీద జోన్ల వారీగా సమీక్షా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీ మహేశ్వరం సునీత రెడ్డి, ఏసిపిలు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# బహుళ జాతి కంపెనీల కోసమే బీజేపీ పనిచేస్తుంది

## పంజాబ్ ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**విశ్వంభర, ఫరీద్ కోట్ :** కాంగ్రెస్ పార్టీ దేశంలోని ప్రజల కోసం పనిచేస్తుంటే బిజెపి మాత్రం బహుళ జాతి కంపెనీల కోసం పనిచేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం ఆయన పంజాబ్ రాష్ట్రంలోని ఫరీద్ కోట్ లోక్ సభ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి అమర్జీత్ కౌర్ సాహెూకు మద్దతుగా పలు ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన సభల్లో ప్రసంగించారు. అనంతరం ఆ రాష్ట్ర ప్రతిపక్ష నేత ప్రతాప్ సింగ్ బజ్వా తో కలిసి మీడియా నిర్వహించిన ప్రశ్న–సమాధానం కార్యక్రమంలో పాల్గొన్నారు. దేశంలో ప్రస్తుతం ప్రధానంగా మూడు అంశాల కేంద్రంగా చర్చ జరుగుతుందన్నారు. ఈ దేశ వనరులు, సంపద ఈ దేశ ప్రజలకే చెందాలని మల్లికార్జున్ ఖర్గే నాయకత్వంలోని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ, యువ నేత రాహుల్ గాంధీ పోరాటం చేస్తుండగా, ఈ దేశంలోని ఆస్తులను, వ్యవస్థలను అమ్మి కొద్ది మందికి కట్టబెట్టేందుకు మోడీ ప్రభుత్వం కృషి చేస్తోంది అన్నారు. దేశంలో శాంతి, సౌభాతృత్వం వెల్లి విరియాలని ఇండియా కూటమి ఓవైపు పోరాటం చేస్తుంటే, జాతి, మతం పేరిట విద్వేషాలు రెచ్చగొట్టి లబ్ధి పొందాలని బిజెపి కూటమి ప్రయత్నిస్తుందని వివరించారు.

# రాకేష్ రెడ్డిని గెలిపించుకుందాం : మణికుమార్

**విశ్వంభర, ఆత్మకూరు(ఎం)మే 23 :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం కార్యకర్తలతో బీఆర్ఎస్వీ మండల కార్యదర్శి కురెళ్ల మణికుమార్ సమావేశమయ్యారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి నల్గొండ వరంగల్ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రశ్నించే గొంతుకనంటూ ఊకదంపుడు వార్తలు చదివిన మల్లన్నకు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే నోరెందుకు మూగబోయిందని ప్రశ్నించారు. అతడి నిజస్వరూపం ప్రజలందరికీ తెలిసిందన్నారు. తప్పకుండా ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకను శాసనమండలికి పంపాలంటే విజ్ఞులు, విద్యావంతులు, ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకోవాలని అన్నారు.



## జూన్ 4 తర్వాత కేటీఆర్, హరీష్‌రావు

# రోడ్లపై తిరుగుతారు

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హాట్ కామెంట్స్

**విశ్వంభర, హైదరాబాద్ :** జూన్ 4 తర్వాత కేటీఆర్, హరీష్ రావు రోడ్లపై తిరుగుతారని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ఫలితాల తరువాత భూస్థాపితం అంటూ తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి బాంబ్ పేల్చారు. గురువారం హైదరాబాద్‌లో మీడియాతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పదవి పోయిందనే ఫ్రస్టేషన్ లో కేటీఆర్ ముఖ్యమంత్రిపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నాడని ఫైర్ అయ్యారు. మహిళలకు ఉచిత ప్రయాణం, ఉచిత గ్యాస్, జీరో కరెంట్ బిల్లు ఇవ్వడం తప్పా.! అని నిలదీశారు. కాంగ్రెస్ ఇచ్చిన ముప్పై వేల ఉద్యోగాలు మేమే ఇచ్చినం అని కేటీఆర్ అంటున్నాడని, మీరు ఎందుకు ఉద్యోగాలు ఇవ్వలేకపోయావని ప్రశ్నించారు. మీ అయ్యా ఫామ్ హౌజ్ లో పడుకుంటే నువ్వే కదా తెలంగాణ రాష్ట్రాన్ని ఫలించినవు అని ప్రశ్నించారు. అధికారం చేపట్టగానే న్యాయచిక్కులను తొలగించి ఉద్యోగ భర్తీ చేపట్టినట్లు వివరించారు. దుర్గం చెరువు మీద ఒక కేబుల్ బ్రిడ్జ కట్టి అది ఇది చేశామని చెప్తున్నాడని అన్నారు. పరిశ్రమలు తెచ్చింది కాంగ్రెస్ పార్టీనే అని కోమటిరెడ్డి తెలిపారు.



# 42 శాతం రిజర్వేషన్ల హామీని కాంగ్రెస్ నిలబెట్టుకోవాలి

- రిజర్వేషన్ల పెంపు లేని స్థానిక సంస్థల ఎన్నికలతో బీసీలకు తీవ్ర నష్టం
- బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేశ్

**విశ్వంభర, ముషీరాబాద్:** కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన విధంగా బీసీలకు 42% రిజర్వేషన్లను అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహిస్తే బీసీల వ్యతిరేకతను చవిచూడక తప్పదని బీసీ నాయకులు ముక్త కంఠంతో హెచ్చరించారు. బీసీ రాజ్యాధికార సమితి కేంద్ర కార్యాలయంలో దాసు సురేశ్ అధ్యక్షతన గురువారం జరిగిన అఖిలపక్ష బీసీ ముఖ్యనాయకుల సమావేశంలో పలుపార్టీల ప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ, జెడ్పీటీసీలు, పలు కుల సంఘాల నాయకులు , సామాజికవేత్తలు పాల్గొన్నారు. ఈసందర్భంగా దాసు సురేశ్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో బీసీలకు తగ్గిన రిజర్వేషన్ల శాతాన్ని పెంచుతామన్న హామీతోనే బీసీలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మద్ధతును అందించారన్నారు. బీసీ కార్పోరేషన్లు ఫెడరేషన్ లో బీసీ నాయకత్వాన్ని పునరుద్ధరించుకోవడానికే బీసీలు కాంగ్రెస్ పక్షాన చేరారన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో హామీ ఇచ్చిన విధంగా బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ల హామీని నిలబెట్టుకోవాలన్నారు. రిజర్వేషన్ల పెంపు లేని స్థానిక సంస్థల ఎన్నికలతో బీసీలకు తీవ్ర నష్టం వాటిల్లనున్నదన్నారు. రిజర్వేషన్ల పెంపు కోసం బీసీ ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీలు పార్టీలకతీతంగా గళం విప్పాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై వారి పార్టీల అధిష్టానాలకు లేఖలు రాసి బీసీల పక్షాన నిలవాలన్నారు. సమగ్ర కులగణన నిర్వహించకుండా లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహిస్తే ప్రభుత్వంపై బీసీల ప్రతిఘటనన తప్పదన్నారు. బీసీల అస్తిత్వ సమానమైన రాజకీయ రిజర్వేషన్లపై ప్రజాప్రతినిధులు స్పందించకపోతే వారి ఇళ్లను ముట్టడించడానికి సైతం వెనుకాడమన్నారు.. త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల ముందే ముఖ్యమంత్రి స్థానిక సంస్థల ఎన్నికల బీసీ రిజర్వేషన్లపై స్పష్టత ఇవ్వాలన్నారు. లేదంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు నిరాకరణకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. బహుజన సామాజికవేత్త వీజీఆర్ నారగొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తానిచ్చిన హామీనే పరిగణనలోకి తీసుకోకుండా పంచాయతీ ఎన్నికలను నిర్వహించే ప్రయత్నం చేస్తుందని, ఈ అంశంపై కాంగ్రెస్ అధిష్టానం వెంటనే స్పందించాలన్నారు. తెలంగాణలో సమగ్ర కులగణనకు అసెంబ్లీ సాక్షిగా ఆమోదంతెలిపినా ఆ ప్రక్రియ ఇంకా ఒక కొలిక్కి రాకపోవడం చూస్తే ప్రభుత్వ నిబద్ధత ఎంటో స్పష్టమవుతుందన్నారు. జాతీయ ఓబీసీ నాయకురాలు భాగ్యలక్ష్మి మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ఫలితాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే బహిర్గతం చేయాలన్నారు..42 శాతం బీసీ రిజర్వేషన్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలుచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జస్టిస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్న శ్రీకాంత్, ఎంబీసీ నాయకుడు మీనా గోపి, వెంకటేష్ గౌడ్, ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీకాంత్, మారేపల్లి లక్ష్మణ్, ప్రముఖ అడ్వకేట్ వంశీకృష్ణ, మంద వెంకటస్వామి, కొండా యాదగిరి, బొమ్మ నరేందర్, బండారు పద్మావతి, గోశిక స్వప్న, పారసాని దుర్గేష్, వైద్యనాథ్ ,వివిధ పార్టీల బీసీ బహుజన మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.




# ఘనంగా మంత్రి కోమటిరెడ్డి పుట్టినరోజు వేడుకలు

**విశ్వంభర, నల్లగొండ మే 23:** రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి పుట్టినరోజు వేడుకలను గురువారం క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణుల సమక్షంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్యలు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డితో పాటు పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యుజన కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి రక్తదానం చేశారు. మొత్తం 160 మంది ఈ శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి మంత్రి కోమటిరెడ్డిపై తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మని మద్దే సుమన్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డుపల్లి లక్ష్మీ శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు, కౌన్సిలర్లు జూలకంటి ధనలక్ష్మి శ్రీనివాస్, కేసాని వేణుగోపాల్ రెడ్డి, ప్రదీప్ నాయక్, బొజ్జ శంకర్, ఖలీల్, కరుణాకర్ రెడ్డి, ఖయ్యూం బేగ్, ఏర్పుల రవి, భాస్కర్ గౌడ్, మాతంగి సత్యనారాయణ, చిన్నాల జానయ్య, బుర్రి రజిత యాదయ్య, గడిగ హిమబిందు శ్రీనివాస్, గోగుల గణేష్, పున్న గణేష్ ఆలకుంట్ల మోహన్ బాబు, సమద్, ఎడ్ల శ్రీనివాస్, గూగుల్ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వైపరీత్యాల పట్ల అవగాహన అవసరం

**ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో ప్రకృతి విపత్తులు విరుచుకు పడుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు సృష్టిస్తున్న విధ్వంసంతో ఆయా దేశాల ఆర్థిక వ్యవస్థలు చిన్నాభిన్నం అవుతున్నాయి. ఈ సందర్భంగా ప్రకృతి వైపరీత్యాల గురించి అవగాహన కలిగి ఉండడం అత్యంత అవసరం. సహజ, సాంస్కృతిక వనరులను ధ్వంసం చేసి, ప్రజలకు తీవ్ర నష్టం కలిగించే ప్రకృతి పరమైన, మానవ ప్రేరేపిత ఆకస్మిక సంఘటనలే విపత్తులు. విపత్తు అనే పదాన్ని ఇంగ్లిష్‌లో "డిజాస్టర్" అంటారు. ఇది మధ్యయుగం నాటి ఫ్రెంచి పదం.**





డిజాస్టర్ నాలెడ్జ్ నెట్‌వర్క్ (ఐడీకేఎన్) రిపోర్టుల ప్రకారం దేశంలోని 29 రాష్ట్రాలు ఏడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో 22 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు ఏదో ఒక విపత్తుకు తరచు గురవుతున్నాయి. 13 రాష్ట్రాల్లోని 84 జిల్లాలు, అండమాన్, లక్షద్వీప్ కేంద్రపాలిత రాష్ట్రాల్లో 7,500 కిలోమీటర్లలో సముద్ర తీర ప్రాంతం విస్తరించి ఉంది. వీటిల్లో గుజరాత్ (1,214 కి.మీ.) ఆంధ్రప్రదేశ్ లో (7 కి.మీ.) రాష్ట్రాల్లో అధికంగా తీరప్రాంతం ఉంది. అడవులు, చిత్తడి నేలలు, పగడపు దిబ్బలు, ఉప్పునీటి కయ్యలు, ఇసుక నేలలు వంటి జీవ వైవిధ్యం తీరప్రాంతాల్లో ఉంటాయి. తీరంలోని 50 కిలోమీటర్ల లోపు రమారమి 30 కోట్ల మేర జనాభా నివసిస్తుంది. పర్యావరణ సమ తుల్యత లోపించడం వాతావరణంలో పెనుమార్పులు విపత్తులకు మూలకారణం పెరుగుతున్న జనాభా, నగరీకరణ, తీర నియంత్రణ, నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న నిర్మాణాలు, పరిశ్రమలు, ఓడరేవుల విస్తరణ తీరంలోని జీవ వైవిధ్యానికి చేటు తెస్తూ సమస్యకు ఆజ్యం పోస్తున్నాయి.

### ప్రభుత్వ వ్యవస్థ విఫలం

ప్రకృతి వైపరీత్యాలైన తుపానులు, వరదల్లో మృతి చెందేవారికి ప్రభుత్వం నష్ట పరిహారాన్ని ఇస్తోంది. పర్యావరణ పరిరక్షణ చట్టం(1986)కు అనుబంధంగా తీరప్రాంత నియంత్రణ నిబంధనల పేరిట కోస్టల్ రెగ్యులేషన్ జోన్ (సీఆర్ జెడ్) నోటిఫికేషన్‌ను కేంద్ర ప్రభుత్వం 1991లో అమలులోకి తీసుకొచ్చింది. కొన్ని వర్గాల కార్యకలాపాలకు అడ్డుగా ఉన్న ఈ నిబంధనలను అమలు చేయడంలో ప్రభుత్వ వ్యవస్థ విఫలమయింది. విదేశీ నౌకా నియంత్రణ, పర్యా వరణ పరిరక్షణ, ప్రమాదకర వ్యర్థాల నిర్వహణ, అటవీ, పర్యావరణ పరిరక్షణ వంటి అనేక చట్టాలు తీరప్రాంత పరిరక్షణతో ముడివడి ఉన్నాయి. 1991 నాటి నిబంధనల్లో తీరాన్ని మూడు విభాగాలు(సీఆర్ జెడ్-1,2,3)గా విభజించారు. ఆయా ప్రాంతాల్లో వివిధ నిర్మాణాలు చేపట్టడానికి నియంత్రణలు విధించాలి. అయితే పలు ప్రైవేటు, ప్రభుత్వ సంస్థలు చేపట్టే కార్యక్రమాలకు ఇవి అడ్డుగా ఉన్నాయన్న ఉద్దేశంతో నిబంధనల్లో సవరణలు తీసుకొచ్చారు తప్పితే, నోటిఫికేషన్ లక్ష్యాలకు అనుగుణంగా నియమాలు అమలు చేసిన దాఖలాలు తక్కువ. సీఆర్జెడ్ నిబంధనలను 1991 మధ్య కాలంలో 12సార్లు సవరించి వివిధ అభివృద్ధి కార్యక్రమాల విస్తరణకు అనుమతించారు. ఈ నోటిఫికేషన్ అమలు చేయాల్సిన బాధ్యత రాష్ట్రాలదే. అయితే నిబంధనల అన్ని అభివృద్ధి కార్యక్రమాలను నియంత్రించి ప్రకృతి వ్యవస్థలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. అభివృద్ధి పనుల పేరిట మడ అడవులు, హరిత వనాలను విచ్చలవిడిగా ధ్వంసం చేస్తున్నారు. ప్రపంచ బ్యాంకు నిధులు, కేంద్ర ప్రభుత్వ గ్రాంట్లతో రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన విపత్తుల యాజమాన్య ప్రణాళికల అమలు మొక్కుబడిగా మారాయి.

### ప్రపంచ బ్యాంకు నివేదికల ప్రకారం..

భారత దేశంలో సంభవించే విపత్తుల వల్ల జాతీయ ఆదాయంలో ఏటా 2.25 శాతం నష్టం వాటిల్లుతోంది. 'ప్రివెన్షన్ వెబ్ స్టాటిటిక్స్' రిపోర్ట్ ప్రకారం భారత్‌లో గత మూడున్నర దశాబ్దాలుగా దాదాపు 431 రకాల విపత్తులు సంభవించాయి. వీటి ద్వారా సుమారు 1,43,000 మంది ప్రాణాలు కోల్పోయారు. 15 కోట్ల మంది ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వీటి ప్రభావానికి గురయ్యారు. సుమారు 4,800 కోట్ల అమెరికన్ డాలర్ల ఆస్తి నష్టం జరిగింది. ఇవి ఇప్పటి వరకు భారత దేశంలో, ప్రపంచంలోనూ ఎక్కువసార్లు సంభవించిన విపత్తు 'వరదలు'గా ఆ నివేదిక పేర్కొంది. ప్రకృతి విపత్తులకు భారత్ అంతులేని మూల్యాన్ని చెల్లిస్తోందని ఐక్యరాజ్య సమితి తాజా నివేదిక కుండ బద్దలు కొట్టింది. 20 ఏళ్లలో విపత్తుల కారణంగా దేశం 7,950 కోట్ల డాలర్లు (సుమారు రూ.5.91 లక్షల కోట్లు) నష్టపోయింది. ఆర్థిక నష్టాలు, పేదరికం, విపత్తుల పేరిట 2017 ఆగస్టులో విడుదలైన నివేదికలో వివిధ, దేశాలు నష్టపోయిన మొత్తం విలువ 2.9 లక్షల కోట్ల డాలర్లుగా తేలింది. అంతకుముందు 20 ఏళ్ల వ్యవధి నష్టాల కంటే ఇది రెట్టింపు. ప్రపంచంలో విపత్తుల వల్ల నష్టపోతున్న వారి సంఖ్య 211 మిలియన్లు. విపత్తుల వల్ల భారత్ లో ఏటా 10 బిలియన్ల డాలర్ల నష్టం నష్టం జరుగుతోంది. మన దేశంలో భూమి వరదలకు 12శాతం ( 8శాతం) గురవుతోంది.

### విపత్తుల వల్ల జరిగే నష్టాలు

| | | |
|---|---|---|
| 1) | వరదలు | : 30 శాతం |
| 2) | తుపానులు | : 21 శాతం |
| 3) | కరవు | : 19 శాతం |
| 4) | మహమ్మారి వ్యాధులు | : 15 శాతం |
| 5) | భూకంపాలు, సునామీలు | : 8 శాతం |
| 6) | భూతాపాలు | : 4 శాతం |
| 7) | హిమపాతాలు | : 11 శాతం |
| 8) | అగ్ని పర్వతాలు | : 1 శాతం |
| 9) | కీటక దాడులు | : 1 శాతం |

### ఎవరేం చేయాలి..?

ప్రకృతి వైపరీత్యాల నివారణకు ప్రణాళికలను బడ్జెట్లో ప్రత్యేకంగా పొందు పరచాల్సిన అవసరం ఉంది. నష్టం అంచనాలో పౌర సమాజం, స్వచ్ఛంద సంస్థలను భాగ స్వాములను చేయాలి. ప్రకృతి వ్యవస్థలకు హాని కలగకుండా, గొలుసుకట్టు హరిత వనాల పెంపకానికి, మడ అడవుల పునరుద్ధరణకు ప్రత్యామ్నాయ వనీకరణ నిధులను సమకూర్చాలి. వైపరీత్యాలకు దారి తీయకుండా తీరప్రాంత వనరుల వినియోగం జరిగేలా చర్యలను ప్రభుత్వం ముమ్మరం చేయాలి. క్షేత్రస్థాయి నుంచి పైదాకా ప్రభుత్వ వ్యవస్థల స్పందన బట్టి బాధిత ప్రజలకు భవిష్యత్తులో విపత్తులను ఎదుర్కోగలమనే ధైర్యం కలిగించాలి.

**- రామ కిష్టయ్య సంగన భట్ల**
**9440595494**



# ట్రిబ్యునళ్ల తీరు వల్లే నీటి కష్టాలు

**భారతదేశం నదుల దేశంగా పిలుస్తారు. సింధు నది నుండి కావేరి వరకు దేశంలో 400 చిన్న,మధ్య, భారీ నదులు ఉన్నాయి. కానీ నేటికీ ప్రధాన నగరాలైన బెంగళూరు, చెన్నై, ఢిల్లీ లాంటి నగరాలూ నీటి కష్టాలను చూస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో చెప్పాల్సిన అవసరం లేదు. ఈ దుస్థితికి ప్రధాన కారణం ముందు చూపు లేకపోవడం, కాళేశ్వరం లాంటి భారీ ప్రాజెక్టులను దేశంలో నిర్మించకపోవడం. ప్రభుత్వాలు మారుతున్న,విధానాలు మారుతున్న నీటి కష్టాలు దేశంలో ఇంకా ఉన్నాయ్. దేశంలో ప్రతి రాష్ట్రంలో ఎక్కడో అక్కడ నీటి అంశాలకు సంబంధించి రాష్ట్రాల మధ్య వివాదాలు తరుచూ అవుతూనే ఉండడం కూడా నీటి కష్టాలకు ప్రధాన సమస్య.వీటి పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వాలు ట్రిబ్యునళ్లను వేయడం జరుగుతుంది. దేశంలో ఒక్కటంటే ఒక్క నీటి అంశం ఈరోజు వరకు ట్రిబ్యునళ్ల ద్వారా పరిష్కారానికి నోచుకోవట్లేదు. ఎందుకు ఈ సమస్యలు తెలుసుకుందాం..**

ట్రిబ్యునల్ అనే వ్యవస్థ పాక్షిక న్యాయ వ్యవస్థగా పనిచేస్తుంది. దేశంలో ఎక్కడ నీటి అంశం పై రాష్ట్రాల మధ్యన వివాదాలు తలెత్తిన్నపుడు ఈ ట్రిబ్యునళ్లను నియమిస్తుంది కేంద్రం. రాజ్యాంగంలో అధికరణ 262 ప్రకారం ట్రిబ్యునళ్లను పార్లమెంట్ నియమిస్తుంది. అంతర్ రాష్ట్ర నది జలాల వివాదాల చట్టం 1956 ప్రకారం, నీటి అంశాలను పరిగణలోకి తీసుకొని రెండు లేదా మూడు రాష్ట్రాల మధ్య ఉన్న వివాదాలను తొలిగించాలి. కానీ నేటి వరకు వివాదాలను పరిష్కరించడం లేదు.

దేశంలో 8 ట్రిబ్యునళ్లను ఏర్పాటు చేయడం జరిగింది. గోదావరి, కృష్ణ, వంశధార, బియాస్, కావేరి, మహదాయి నదుల మీద ట్రిబ్యునళ్లు వివాదాల పరిష్కారం కోసం వేయడం జరిగింది. కానీ నేటి వరకు అవి పరిష్కరించలేదు. ఇటీవల కర్ణాటక - తమిళనాడు రాష్ట్రాలు కావేరి అంశంపై సుప్రీమ్ కోర్టు మెట్లు సైతం ఎక్కాల్సిన పరిస్థితి వచ్చింది. కోర్టు అనుమతితో 15000 క్యూసెక్కుల తమిళనాడుకు వదలింది. రావి -బియాస్ నదుల వివాదం హర్యానా , హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల మధ్య వివాదం తార స్థాయికి చేరింది. ఈరోజు కృష్ణ నది మీద వాటా తేల్చడానికి విముఖత చూపిస్తున్న ట్రిబ్యునళ్ల వలన నేడు కర్ణాటక, తెలంగాణ , ఆంధ్ర రాష్ట్రాల మధ్య జల వివాదాలు కొనసాగుతూనే ఉన్నాయ్. నర్మదా నది వివాదం వలన సర్దార్ వల్లభాయ్ పటేల్ నర్మదా ప్రాజెక్టు పూర్తవడానికి దాదాపు 30 సంవత్సరాలు పట్టింది. ఈ విధంగా దేశంలో అనేక వివాదాలు తరుచు జరుగుతున్నప్పటికీ కూడా ట్రిబ్యునళ్ల తీరు మారడం లేదు. రాష్ట్ర ప్రభుత్వాలు సైతం ధైర్యం చేసి భారీ ప్రాజెక్టు నిర్మించడం లేదు. దీని వలన దేశంలో అనేక నీటి లభ్యత ఉన్న , సాగుకి , త్రాగుకి ఎప్పటికి తీవ్ర కష్టాలు పడుతున్నాము. దేశంలో ప్రతి సంవత్సరం వర్షపాత నమోదు కూడా 900సెంటీమీటర్లపైనే ఉంటుంది . రిజర్వాయర్లు , కెనాల్స్, ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మించకపోవడం వలన 70,000 టిఎంసిల నీరు సముద్రంలో వృథాగా పోతుంది . నీటి లభ్యత ఉన్నపటికీ, నీరు పక్క నుండి పారుతున్న పక్కనే ఉన్న పొలాలకు నీరు అందించలేని దుస్థితి మన తెలంగాణ ప్రాంతం అప్పట్లో చూసింది . ఈరోజు మధ్యప్రదేశ్ , రాజస్థాన్ ,ఉత్తరప్రదేశ్ , తమిళనాడు రాష్ట్రాలు తీవ్ర నీటి సమస్యను ఎదుర్కొంటున్నాయి. అనేక ప్రపంచ నివేదికలు సైతం వచ్చే 2050 నాటికి దేశంలో తీవ్రమైన కరువు రాబోతుంది అన్ని హెచ్చరిస్తున్నాయి .


### ప్రభుత్వాలు ఎం చేయాలి :

రాష్ట్రాల్లో ఉన్న కుంటలను, వాగులను పున్నరుద్ధరించి నీటి లభ్యతను పెంచాల్సిన అవసరం ఉంది పీఠ భూమి మీద ఉన్న రాష్ట్రలో తక్షణమే కాళేశ్వరం లాంటి భారీ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను చేపట్టాలి. గంగా - కావేరి అనుసంధాన పనులను చెప్పటాలి. ప్రభుత్వాలు ముఖ్యంగా నీటి విషయంలో మూలధన పెట్టుబడి భారీగా పెట్టాల్సిన అవసరం ఉంది . ప్రతి ఇంటికి త్రాగు నీరు అందించే బృహత్తర ప్రణాళికలను చెప్పటాల్సిన అవరం ఉంది. ఇరు రాష్ట్రాల సఖ్యతతో నది జలాల దారి మళ్లించడంలాంటి విధానాలను ప్రభుత్వాలు చొరవ చూపాలి. ఈ విధంగా చేసినట్లయితే నీటి విషయంలో ఎలాంటి వివాదాలకు చోటు ఉండదు. ట్రిబ్యునళ్ల తీర్పులు ఆలస్యం ఐనప్పటికీ రాష్ట్రాల మధ్య సఖ్యతతో సాగు, త్రాగు నీరు కోసం నీటిని ఉపయోగించుకోవచ్చు. మరోవైపు ట్రిబ్యునళ్ల వ్యవస్థ ప్రక్షాళన జరగాల్సిన అవసరం ఉంది. నది జలాల పంపకంకై హెల్సింకి నియమాలను పాటించాల్సిన అవసరం ఉంది. నది జలాల వివాదాల చట్టాన్ని సైతం సవరణ చేయాల్సిన అవసరం ఉంది. దేశంలో త్రాగు నీరుకి, సాగునీరుకి సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళితేనే నీటి సమస్యలకు పరిష్కారం చేయొచ్చు.

**- కన్నోజు శ్రీహర్ష**
**ఫోన్ 8985130032**

# పదేండ్ల తెలంగాణ-2

## అభివృద్ధిలో చిల్లికుండ



తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డాక అనేక నూతన ప్రణాళికలతో గత రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి కోసం కృషి జరిగిన మాట వాస్తవం. కొన్ని అదివరకే ఉన్న స్కీమ్‌లను కొత్త పేర్లతో ప్రాచుర్యంలోకి తెచ్చి నిజంగా కొత్తవే అనే భ్రమను కూడా కలిగించిన స్కీములు ఉన్నాయి. ఒక దశలో విద్యావంతులు కళాకారులు, మేధా వులు, జర్నలిస్టులు, చరిత్రకారులు, విశ్లేషకులు, 'దేశానికి దిక్సూచి తెలంగాణ' అని వర్ణించారు. 'కేసీఆర్ విజన్, కేసీఆర్ ఇజం' అనే సిద్ధాంతం కూడా ప్రాచుర్యంలోకి వచ్చింది. నిజానికి ఈ నమూనా బిఆర్.అంబేద్కర్, డా|| రామ్‌మనోహర్ లోహియా, మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ వంటి మహనీయులు సిద్ధాంత పరంగా ప్రయోగాత్మకంగా ఆచరించి నిగ్గు దేల్చినవే ఎక్కువ. రూపాయికి కిలో బియ్యం వంటి పథకాలు లోహియా వాదుల వల్లనే దేశవ్యాప్తంగా ప్రచారం పొంది ఇప్పటికీ ఆచరణలో కొనసాగుతుంది. ఒక కుటుంబానికి రూ.100కే సరిపడా బియ్యం, గోదుమలు, పప్పులు, నూనెలు, పసుపు, మిరపపొడి, చింతపండు, చెక్కెర, గ్యాస్ సిలిండర్, సబ్బులు రేషన్ లో ఇవ్వాలని 1977 జనతా పార్టీ కేంద్ర పాలన కాలం నుంచి చర్చల్లో కొనసాగుతూ వచ్చింది. ఇది ఇప్పటికైనా రాష్ట్రాలు, కేంద్రం ఈ విషయంలో ముందడుగు వేయడం అవసరం. పౌష్టిక ఆహారం కోసం రాజ్యాంగంలో ఒక హక్కుగా 2013లో ఆహార భద్రత చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వమే తీసుకువచ్చిందని మరువరాదు.

కోవిడ్ సమయంలో ఉచితంగా బియ్యం ఇవ్వడం జరిగింది. అయితే చాలాకాలంగా కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు. దానివల్ల కొత్తగా 10 శాతం యువతరానికి ఈ సబ్సిడీలు, ఆరోగ్యశ్రీ కార్డులు వర్తించలేదు. ఆధార్ కార్డ్ ప్రాతిపదికతో ఎలాంటి సంకోచం లేకుండా అవసరమైన వారందరికీ వెంటవెంటనే ఆరు నెలలకోసారి కొత్త రేషన్ కార్డులను ఇవ్వవచ్చు.. కాని ఇవ్వలేదు. అలాగే వృద్ధులకు, మహిళలకు, బీడీ కార్మికులకు, ఒంటరి మహిళలకు, దివ్యాంగులకు, దీర్ఘకాలిక రోగాలకు ఆసరా పథకాలతో నెలకు రూ.2000లకు పైగా పించన్ ఇవ్వడం వల్ల వారి జీవితాల్లో వెలుగులు నిండాయి. దీంతో వృద్ధులు తమ కొడుకులు, కోడళ్ళ మీద ఆదారపడడం తగ్గింది. ఈ ప్రకారంగా 42 లక్షల మంది ఇంటికి ఒక్కరి చొప్పున లబ్ధి పొందుతున్నారు. ఒక ఇంటిలో కనీసం 3 ఓట్ల చొప్పున అలా కోటి 25 లక్షల ఓట్లు బీఆర్ఎస్‌కు కృతజ్ఞతలతో రిజర్వ్ అయ్యాయి. అలాగే కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ స్కీమ్‌తో 50 లక్షల ఓటు బ్యాంకు, వెయ్యికి పైగా గురుకులాల్లో 5.5 లక్షలమంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరి కుటుంబాల నుంచి మరో 30 లక్షల ఓటు బ్యాంకు, రైతుబంధుతో మరో 70 లక్షల ఓటు బ్యాంకు బీఆర్ఎస్‌కు రిజర్వ్ అయ్యింది. కులవృత్తులకు చేయూతతో 20 లక్షల మంది ఓటు బ్యాంకు పెరిగింది. ఇలా ఈ పథకాలన్నీ ఓటు బ్యాంకు దృష్టితో అమలు జరిగాయి. అనుకున్నట్టుగానే రెండుసార్లు ఈ ఓటు బ్యాంకుతో మెజారిటీ ప్రజలు బీఆర్ఎస్‌కే ఓటు వేశారు. మూడవసారి 2023 డిసెంబర్‌లో జరిగిన ఎన్నికల్లో వచ్చిన ఓట్లు కూడా ఈ ఓటు బ్యాంకు ద్వారా వచ్చినవే అని బీఆర్ఎస్ మరిచిపోకూడదు. బీఆర్ఎస్ ఓటు బ్యాంకును తమవైపు తిప్పుకునేందుకు కర్నాటకలో, తెలంగాణలో కాంగ్రెస్ చేసిన మేదో మదనం ఇంతా అంతా కాదు. అలా ఐదు గ్యారంటీలు, ఆరు గ్యారంటీలు వంటి కొత్త నినాదాలు, కొత్త కార్యక్రమాలు ముందుకు వచ్చి గెలిచారు.

**అయితే సామాజిక వర్గాల వారీగా బీఆర్ఎస్ పాలనలో బీసీలు తీవ్ర అసంతృప్తికి గురయ్యా రు. బీఆర్ఎస్‌లో సెక్రటరీ జనరల్‌గా పనిచేసిన కుర వృద్దుడు ఒకాయన కులాలవారీగా, కుల వృత్తుల వారీగా స్కీమ్స్ పెట్టి కేసిఆర్ బీసీ అనే చైతన్యాన్ని నీరు గారుస్తున్నారని సన్నిహిత వర్గా లతో మొత్తుకున్నారు. పక్కనే ఉండి కేసీఆర్‌కు ఆ మాట చెప్పలేకపోయారు. బీసీలు తెలంగా ణాలో 63 శాతం జనాభా. ఇందులో బీసీ ఏ గ్రూపువారు సంచార జాతులు, దళిత గిరిజన ప్రజల కన్నా వెనుకబడిన వారు వీరి జనాభా 15 శాతం, బీసీ 20 శాతం, బీసీ సీ 2 శాతం, బీసీ డీ 15 శాతం, బీసీ ఈ జనాభా 11 శా తం. మొత్తం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు కలిపి 89 శాతం జనాభా. 11 శాతమే అగ్రకులాల వారు ఉన్నారు. అయినప్పటికీ సంపదలో, ఉద్యోగాల్లో, ప్రభుత్వ సబ్సిడీల్లో, భూ సంపద లో, పరిశ్రమల్లో అన్నిట్లో సంపదను ఈ 11 శాతం జనాభాయే 60 శాతంకి పైగా కైవసం చేసుకుంటున్నారు. ఈ నిష్పత్తిని మార్చేదాక పేదరికం ఇలాగే ఉంటుంది. ఈ నిష్పత్తి మార్చ డానికి ప్రజలు కోటీశ్వర్లు కావాలి అని రాహుల్ గాంధీ ఒక గొప్ప నినాదాన్ని ముందుకు తీసుకువచ్చారు. దానికి సరైన ప్రణాళికలు పగడ్బంధీగా అమలు జరపడం అవసరం.**

పదేండ్లలో గత ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి ప్రణాళికలను అస్తవ్యస్తంగా మార్చింది. బీసీ కార్పొరేషన్, ఎస్సీ, కార్పొరేషన్ ఆయా కులవృత్తి కార్పొరేషన్లను పడుకోబెట్టింది. కులం పేరిట కులవృత్తుల పేరిట చేసే స్కీములు విద్యావంతులకు ఉపయోగపడవు. బీసీ పేరిట చేపట్టే స్కీములు సాధారణంగా విద్యావంతులకు, నిరుద్యోగులకు స్వయం ఉపాధికి ఉపయోగపడతాయి. దీంతో పరిశ్రమలు స్థాపించి, తాము ఉపాధి పొందుతూ మరో పది మందికి ఉపాధి కల్పించవచ్చు. ఇది ఎంత సులభసాధ్యమో దళిత ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ ఆఫ్ ఇండియా (డిక్కీ) అనే సంస్థ సాధిస్తున్న విజయాలు చూడవచ్చు. అలా ఆదర్శవంతంగా నిర్వహిస్తే బీసీ కార్పొరేషన్ ద్వారా పెట్టే పెట్టుబడులు సంపదను సృష్టిస్తాయి. ఉపాధిని కల్పిస్తాయి. దాంతో ప్రభుత్వ ఆదాయం కూడా పెరుగుతుంది. ఎందుకో గాని కేసీఆర్ పైకి ఏం చెప్పినా లోపల మాత్రం బీసీలపై పగ బట్టారు. బీసీల కోసం ఏ ఒక్క స్కీంను గత ఎనిమిదేండ్లుగా అమలు చేయలేదు. బీసీల కోసం ఓవర్సీస్ ఉన్నత విద్య స్కీంతో యేటా 300 మంది ఇతర దేశాలకు విద్యాభ్యాసానికి పంపించే స్కీమ్ మాత్రం కొనసాగుతున్నది. బీసీలు ఓటు వేయకుండా ఎవరూ గెలవరు. అయినప్పటికీ బీసీల పట్ల ఇంత చిన్న చూపు కొనసాగించారు. బడ్జెట్‌లో జనాభా దామాషా ప్రకారం బీసీలకు మొత్తం సగం బడ్జెట్ కేటాయించి రకరకాల స్కీంలను అమలు చేయడం అవసరం. మహిళలకు ఉచిత బస్సు ఎంత గొప్ప మలుపు తెచ్చిందో అలా బీసీల కోసం చేపట్టే పథకాలు గొప్ప మలుపు తీసుకురావడం ఖాయం.



**- బీఎస్.రాములు, సామాజిక తత్వవేత్త, తెలంగాణ తొలి బీసీ కమిషన్ చైర్మన్,**
**8331966987**



## చటాన్‌పల్లి బ్రిడ్జి నిర్మాణానికి మంత్రి సహకారం

**మంత్రి కోమటిరెడ్డికి ఎమ్మెల్యే శంకర్ జన్మదిన శుభాకాంక్షలు**

**విశ్వంభర, షాద్‌నగర్ మే 23 :** నియోజకవర్గంలోని చటాన్ పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులకు తన పూర్తి సహాయసాహకారాలు అందిస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. గురువారం మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి విషయంలో మంత్రితో చర్చించినట్లు ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. నియోజకవర్గంలో రోడ్లు, భవనాలు, రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం విషయాల్లో మంత్రి తన పూర్తి సహాయ సహకారాలు అందజేస్తానన్నట్లు చెప్పారు. నియోజవర్గ అభివృద్ధికి తాను నిరంతర కృషి చేస్తానని ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు.



## యాదాద్రి టెంపుల్‌లో 'ఆన్‌లైన్'

- ఆలయ వెబ్‌పోర్టల్ ద్వారా బుకింగ్
- దర్శనం, పూజలకు గంట ముందు బుకింగ్
- భక్తులకు డ్రెస్ కోడ్‌నూ అమల్లోకి తెచ్చిన ఈవో

**విశ్వంభర, యాదాద్రిభువనగిరి:** తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి టెంపుల్‌లో ఆన్‌లైన్ బుకింగ్ సిస్టమ్‌ను అందుబాటులోకి తెచ్చారు. భక్తులు దేవస్థాన వెబ్ పోర్టల్ ద్వారా మే 23 నుంచి ఆన్‌లైన్ బుకింగ్ చేసుకునే వెసులుబాటు ప్రారంభించారు. ఇక నుంచి భక్తులు ఎవరైనా yadadritemple.telangana.gov.in websiteలో ఒక గంట ముందు దర్శనానికి లేదా పూజా కార్యక్రమాలకు బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి టెంపుల్ ఈవోగా భాస్కరరావు చార్జ్ తీసుకున్న తర్వాత భారీ మార్పులు చేస్తున్నారు. సామాన్య భక్తులకు ఇబ్బంది కాకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఇటీవలే యాదగిరిగుట్ట దేవస్థానంలో జరిగే ఆర్జిత సేవల్లో పాల్గొనే భక్తులకు సంప్రదాయ దుస్తులు తప్పనిసరి చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ విధానం జూన్ 1 నుంచి అమల్లోకి వస్తుందని చెప్పారు. బ్రేక్ దర్శనాలు, నిత్యకల్యాణం, జోడు సేవలు, అభిషేకాలు, వ్రతాల్లో పాల్గొనే దంపతులతో పాటు వారి కుటుంబ సభ్యులు సైతం సంప్రదాయ దుస్తుల్లోనే రావాలని సూచించారు. మగవారు తెల్లటి దుస్తులు, మహిళలు చున్నీతో కూడిన పంజాబీ డ్రెస్‌గానీ, చీరగానీ, లంగా వోణిగానీ ధరించాలని చెప్పారు. విషయం తెలియకుండా వచ్చే వారి కోసం స్టాల్స్ కూడా ఏర్పాటు చేయిస్తామన్నారు. అయితే ఈ డ్రెస్ కోడ్ క్యూలైన్‌లో స్వామి వారి దర్శనానికి వచ్చే సాధారణ భక్తులకు వర్తించదన్నారు.

## ఈవీఎం ధ్వంసం చేసిన ఎమ్మెల్యేను వదిలిపెట్టం

**సీఈవో ఎంకే మీనా**



**విశ్వంభర, విజయవాడ :** మాచర్ల నియోజకవర్గం పరిధిలోని పాల్వాయి గేటు పోలింగ్ కేంద్రంలో ఈవీఎం ధ్వంసానికి పాల్పడిన ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని ఎట్టిపరిస్థితుల్లో వదిలిపెట్టమని సీఈవో ఎంకే మీనా స్పష్టం చేశారు. ఈ ఘటనలో సరైన సమాచారం ఇవ్వనందుకు విధుల్లో ఉన్న పీవో, ఏపీవోలను సస్పెండ్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కేసులో నిందితుడిగా ఉన్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని అరెస్టు చేసేందుకు ఎస్పీ, డీఎస్పీలతో ఎనిమిది పోలీసు బృందాలు పనిచేస్తున్నాయన్నారు. మాచర్ల నియోజకవర్గంలో గాయపడిన కార్యకర్తలను పరామర్శించేందుకు టీడీపీ నేతలు వెళ్లటం ఇప్పుడు మంచిది కాదన్నారు. ఇప్పుడిప్పుడే పరిస్థితులు అదుపులోకి వస్తున్నాయన్నాయని తెలిపారు. బయటి నుంచి నేతలెవరూ పరామర్శకు వెళ్లొద్దని సూచించారు. ఎవరినీ ఆ గ్రామాలకు వెళ్లనీయొద్దని సూచనలు జారీ చేశామని చెప్పారు. పాల్వాయి గేట్ పోలింగ్ కేంద్రంలో పిన్నెల్లి ఈవీఎంను ధ్వంసం చేసిన దృశ్యాలు ఎన్నికల కమిషన్ నుంచి బయటకు వెళ్లలేదని తెలిపారు. దర్యాప్తు సమయంలో ఎక్కడో ఎవరి చేతి నుంచో బయటకు వచ్చాయని తెలిపారు. ఈ నెల 25వ తేదీ నుంచి స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించేందుకు రాష్ట్రంలో పర్యటిస్తామని సీఈవో ఎంకే మీనా వెల్లడించారు.

## ప్రజ్వల్ తీరుపై మాజీ ప్రధాని దేవెగౌడ ఆగ్రహం



**విశ్వంభర, బెంగళూరు :** లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణపై మాజీ ప్రధాని దేవెగౌడ ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే పోలీసులకు లొంగిపోవాలని హెచ్చరికలు చేశారు. విదేశాల నుంచి వచ్చి తక్షణమే విచారణ ఎదుర్కోవాలని సూచించారు. కాగా, ఇదే విషయమై ఇప్పటికే ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి సైతం ప్రజ్వల్‌ను రిక్వెస్ట్ చేశారు. మరోవైపు ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ దౌత్యపరమైన పాస్‌పోర్ట్ రద్దుకు సంబంధించి కేంద్ర విదేశాంగ శాఖ చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. ప్రజల్వ్ రేవణ్ణ పాస్‌పోర్ట్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి లేఖ రాసిన విషయం తెలిసిందే. పాస్‌పోర్టు రద్దుతో పాటు ప్రజల్వ్ రేవణ్ణను భారత్‌కు తీసుకొచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సిద్ధరామయ్య తన లేఖలో కోరారు.

# రేవంత్ రెడ్డికి రైతుల కంటే ఎన్నికలే ముఖ్యంగా మారాయి

- ఇందిరమ్మ రాజ్యంలో రుణమాఫీ లేదు.. బోనస్ లేదు
- దొడ్డు వడ్ల రైతులను మోసం చేస్తూ ఊరుకోం
- గతంలో బీఆర్‌ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ రైతులను మోసం చేస్తోంది
- ఐకేపీ కేంద్రాల సందర్శన అనంతరం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఫైర్



**విశ్వంభర, భువనగిరి :** సీఎం రేవంత్‌రెడ్డికి రైతులకంటే ఎన్నికలే ముఖ్యంగా మారాయని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి విమర్శించారు. గురువారం ఆయన బీబీనగర్ మండలంలోని పలు గ్రామాల్లో ఐకేపీ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ... ఇందిరమ్మ రాజ్యంలో రుణమాఫీ లేదు.. వడ్లకు బోనస్ లేదు అని చురకలు అంటించారు. తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో రైతులను బీఆర్ఎస్ మోసం చేస్తే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందన్నారు. గతంలో కేసీఆర్ వరి వేస్తే ఉరి అని రైతులను ఇబ్బందులకు గురిచేశారని... ఇప్పుడు, దొడ్డు వడ్లు సాగు చేస్తే బోనస్ ఇవ్వబోమని రేవంత్ ప్రభుత్వం ఇబ్బంది పెడుతోందని మండిపడ్డారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా? అని కిషన్ రెడ్డి నిలదీశారు. రైతులకు రుణమాఫీ లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీరుతో రైతులకు బ్యాంకర్లు రుణాలు ఇవ్వడం లేదన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రతి గింజను కొనేందుకు సిద్ధంగా ఉందన్నారు. రైతుల్లో వ్యతిరేకత మూటగట్టుకునేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వానికి పదేళ్లు పడితే... కాంగ్రెస్ ప్రభుత్వానికి 5 నెలలే పట్టిందన్నారు. దొడ్డు రకం వడ్లు వేసిన రైతులకు అన్యాయం చేస్తే బీజేపీ చూస్తూ ఊరుకోదని కిషన్ రెడ్డి హెచ్చరించారు.


## పట్టభద్రుల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని గెలిపించాలి

**ఈటల రాజేందర్**



**విశ్వంభర, చింతపల్లి మే 23:** మండల కేంద్రంలో కొలువైన శ్రీ శిరిడీ సాయిసన్నిధిలో బీజేపీ జాతీయ నాయకులు, మల్కాజిగిరి పార్లమెంటు అభ్యర్థి ఈటల రాజేందర్, నల్లగొం డ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి, పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి వెంకటేష్ నేత పలువురు నాయకులు సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేద పండితులు వారిని శాలువాతో సన్మానించి ఆశీర్వదించారు. అనంతరం ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. ఈ నెల 27'వ తేదీన జరగబోయే ఖమ్మం-నల్లగొండ-వరంగల్ పట్టభద్రుల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలని పట్టభద్రులని ఆయన కోరారు. ప్రేమేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే చట్టసభల్లో నిరుద్యోగుల పక్షాన గళం విప్పి ఉద్యోగాలు కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తారని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మండల కోఆర్డినేటర్లు చేనమోని రాములు, గోపిడి అనిల్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ఎగిరి శెట్టి అనిత, మండల ప్రధాన కార్యదర్శి, మండల కోఆర్డినేటర్లు బొడ్డు మహేష్ గౌడ్, కుకుడపు రామకృష్ణ, ధరణిపతి రమణారావు, గుర్రం వెంకటరమణ, గొడుగు శ్రీనివాస్, ఏర్పుల యాదగిరి, సముద్రాల నగేష్, సీనియర్ నాయకులు కనిగిరి గోవర్ధన్, వెన్నమ్ శేఖర్, సందుపట్ల రాజేశ్ సాగర్, గజ్జె అభినవ్, కుందేళ్ళ చెన్నయ్య, గడ్డి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తిలో బీఆర్‌ఎస్ నేత దారుణ హత్య



**విశ్వంభర, వనపర్తి :** వనపర్తి జిల్లాలో ఓ బీఆర్ఎస్ నేత దారుణ హత్యకు గురయ్యాడు. గుర్తుతెలియని దుండగులు కిరాతకంగా నరికి చంపేశారు. ఈ ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. వనపర్తి జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం చిన్నంబావి మండలం లక్ష్మీపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు శ్రీధర్‌రెడ్డి (45) బుధవారం రాత్రి ఆరుబయట నిద్రించాడు. అయితే గురువారం తెల్లవారుజామున కుటుంబసభ్యులు చూసేసరికి దారుణ హత్యకు గురైనట్లు గుర్తించారు. గుర్తుతెలియని దుండగులు శ్రీధర్ రెడ్డిని అతికిరాతకంగా నరికి చంపారు. మృతుడు శ్రీధర్‌రెడ్డి కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డికి ప్రధాన అనుచరుడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనపై తాజాగా మాజీ మంత్రి హరీశ్‌రావు స్పందించారు. శ్రీధర్ రెడ్డి హత్యకు గురైనట్లు విషయం తెలుసుకుని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాజకీయ కక్షతోనే శ్రీధర్ రెడ్డిని హత్య చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఐదు నెలల్లోనే దాడులు పెరిగాయన్నారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి స్పందిస్తూ.. కొల్లాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులే లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయన్నారు. దీనిపై డీజీపీకి ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

### శ్రీధర్‌రెడ్డిది ముమ్మాటికీ రాజకీయ హత్యనే : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్




**విశ్వంభర, వనపర్తి :** శ్రీధర్ రెడ్డిది ముమ్మాటికీ రాజకీయ హత్యనే అని, దీనికి నైతిక బాధ్యత వహించి హోంమంత్రిగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని బీఆ ర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. వనపర్తి జిల్లాలో బీఆర్ఎస్ నాయకుడి హత్యపై ట్విట్టర్ వేదికగా స్పందించారు. నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల్లో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు అండతో బీఆర్ఎస్ నాయకులపై పట్టపగలే దాడులు జరుగుతు న్నాయి. వాళ్ల ప్రాణాలకు పెను ప్రమాదం పొంచి ఉందని డీజీపీకి మేము ఫిర్యాదు చేసిన పది రోజుల్లోనే వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం లక్ష్మీపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు, మృధు స్వభావి, శ్రీధర్ రెడ్డి చాలా దారుణం గా హత్యకు గురయ్యారని తెలియజేశారు. ఇది ముమ్మాటికి రాజకీయ హత్యనే అని, తెలంగాణలో ప్రతిపక్షమే ఉండకూడదని పక్కా ప్లాను ప్రకారమే కాంగ్రెస్ ప్రభుత్వం హత్యల సంస్కృతికి తెరలేపిందని, ఇది ప్రజా పాలన కాదు ప్రతీకార పాలన అని మండిపడ్డారు. మంత్రి అండదండ లతో యథేచ్ఛగా జరుగుతున్న దాడుల్లో అధికార పార్టీ నిందితులను వెంటనే అరెస్ట్ చేసి వారిని పీడీ యాక్ట్ లాంటి చట్టాలను ప్రయోగించి జైల్లో పెట్టకపోవడం వల్లనే ఇలాంటి వరుస హత్యలు జరుగుతున్నాయని అన్నారు. నిందితులతో కుమ్మక్కైతున్న కొందరు స్థానిక పోలీసు అధికారులను, ఎంతటి వారైనా సరే, వారిపై డిపార్ట్మెంటల్ ఎంక్వైరీ చేసి తప్పకుండా శిక్షించాలి. బదిలీ చేయాలి అని పేర్కొన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావును మంత్రివర్గం నుండి వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కొల్లాపూర్, నాగర్ కర్నూల్, అచ్చంపేట నియోజవర్గాల్లోని సమస్యాత్మక గ్రామాల్లో వెంటనే కేంద్ర బలగాలు /స్పెషల్ పోలీసు బలగాలతో పికెట్లను ఏర్పాటు చేయాలని, ప్రాణాలకు ముప్పున్న బీఆర్ఎస్, ఇతర ప్రతిపక్ష పార్టీల ప్రజాప్రతినిధులకు వెంటనే రక్షణ కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అడుగంటిన శాంతిభద్రతలకు నైతిక బాధ్యత వహిస్తూ.. ముఖ్యమంత్రి- హోంమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ గూండాలారా, మీ వరుస దాడులకు బెదరం అదరం. మీ మాఫియాలను రాజ్యాంగబద్ధంగా కుప్పకూల్చే దాకా నిద్రపోం ఖబర్దార్! అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు.

## ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బోల్తా

**ఇద్దరు బాలికలు మృతి**



**విశ్వంభర, కర్నూలు :** కర్నూలు జిల్లా కోడుమూరు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఇద్దరు బాలికలు అక్కడికక్కడే మృతి చెందారు. హర్యానాకు చెందిన ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బోల్తా పడింది. బస్సు హైదరాబాద్ నుంచి బళ్లారికి వెళ్తుండగా ప్రమాదం జరిగినట్లు సమాచారం. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 40 మంది ప్రయాణికులు ఉన్నారు. వీరిలో 20 మందికి పైగా ప్రయాణికులకు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన వారిని కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. డ్రైవర్ నిద్ర మత్తులో బస్సు నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు.




## వరంగల్ జిల్లా కలెక్టర్ పేరుతో ఫేక్ మెసేజ్‌లు

**మోసపూరితమైన మెసేజ్‌లను నమ్మొద్దు : కలెక్టర్ ప్రావీణ్య**

**విశ్వంభర, వరంగల్ కలెక్టరేట్ :** వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పేరుతో సైబర్ నేరగాళ్లు ఫేస్‌బుక్‌లో నకిలీ ఖాతా సృష్టించి తద్వారా పలువురి నుంచి డబ్బు వసూలు చేసేందుకు సైబర్ నేరగాళ్లు యత్నిస్తున్నారు. కలెక్టర్ ప్రావీణ్య మీటింగ్ లో ఉన్నానని, అర్జెంట్ డబ్బులు కావాలంటూ o94776414080 శ్రీలంక నంబర్ నుంచి ఆ సందేశం పంపిన సైబర్ నేరగాడు డబ్బులు ఫోన్‌పే చేసి, స్క్రీన్‌షాట్ షేర్ చేయాలని కోరాడు. ఇప్పటికే పలువురికి మేసేజ్‌లు పంపించారు. ఈ విషయం కలెక్టర్ ప్రావీణ్య దృష్టికి రావడంతో తక్షణమే పోలీసులకు ఫిర్యాదు చేశారు. వేంటనే తన అసలు ఫేస్‌బుక్ అకౌంట్ ద్వారా అందరిని అప్రమత్తం చేశారు. తన పేరుతో ఎవరూ డబ్బులు అడిగిన ఇవ్వొద్దని కలెక్టర్ సూచించారు. పై నంబర్ మోసపూరితమైనది, దయచేసి జవాబు ఇవ్వకండి. వీలైనంత త్వరగా బ్లాక్ చేయమని కలెక్టర్ ప్రావీణ్య ప్రతి ఒక్కరినీ కోరారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు సైబర్ నేరస్తుల ఆటకట్టించేందుకు సిద్ధమయ్యారు.




## పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి

**యలమల గోపీచంద్**

**విశ్వంభర, దేవరకొండ మే 23:** దేవరకొండ పట్టణంలో నూతనంగా ప్రారంభమైన డీఆర్ఎస్ ప్రైవేట్ పాఠశాల విద్యా చట్టానికి విరుద్ధంగా సమ్మర్ స్పెషల్ క్లాసులు నడిపిస్తుండగా ఏబీవీపీ నాయకులు ఆ పాఠశాల వద్దకు వెళ్లి సమ్మర్ క్యాంపులు నిలిపివేయాలి అంటూ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో యలమల గోపీచంద్ పాల్గొని మాట్లాడుతూ.. దేవరకొండ పట్టణ మరియు పరిసరాల ప్రాంతాల్లో రాష్ట్ర విద్యాశాఖ నియమాలకు విరుద్ధంగా ఏ ఒక్క ప్రైవేట్ పాఠశాల నడిపించకూడదు. అయినా కొన్ని పాఠశాల లు విద్యా చట్టాన్ని తుంగలో తొక్కి సమ్మర్ క్లాసులు నిర్వహిస్తున్నారు. దీనిని ఏబీవీపీ చూస్తూ ఊరుకోదు అంటూ ప్రవేట్ పాఠశాల సిబ్బందిని హెచ్చరించారు. వెంటనే పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని విద్యాశాఖ అధికారులను కోరారు. కార్యక్రమంలో నగర సోషల్ మీడియా ఇంన్చార్జ్ యలమల హేమ సుందర్, ఈశ్వర్, యశ్వంత్, మధు, కాసుల సాయి నందన్, పవన్, సైదులు, అయ్యప్ప పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌వి శవ రాజకీయాలు

- శ్రీధర్ రెడ్డి హత్యకు దురాలవాట్లు, భూతగదాలు, ఆర్థిక లావాదేవీలే కారణం
- ఇక కేటీఆర్ ను నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరు
- ఇకనైనా తీరు మారాలి : మంత్రి జూపల్లి కృష్ణారావు



**విశ్వంభర, కొల్లపూర్ మే 23 :** కొల్లపూర్ నియోజకవర్గం చిన్నంబావి మండలం లక్ష్మీపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నేత శ్రీధర్ రెడ్డి హత్యకు దురాలవాట్లు, భూతగదాలు, ఆర్థిక లావాదేవీలే కారణమని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. వ్యక్తిగత కారణాల వల్ల జరిగిన హత్యను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆ పార్టీ నాయకులు రాజకీయ హత్యగా చిత్రీకరించడం దుర్మార్గమని మంత్రి జూపల్లి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వ్యక్తిగత కారణాలతో హత్య జరిగినా.. బీఆర్ఎస్ నాయకులు రాజకీయ రంగు పులిమి లేనిపోని రాద్ధాంతం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హత్యకు దారితీసిన పరిస్థితులు, పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని కేటీఆరే చెప్పుతున్నారని, అట్లాంటప్పుడు రాజకీయ హత్య అని ఎలా వ్యాఖ్యలు చేస్తారని మంత్రి తప్పుపట్టారు. హత్య జరిగిన క్షణాల్లోపే కేటీఆర్, బీఆర్ఎస్ నాయకులు రంగంలోకి దిగి ప్రభుత్వంపై, తనపై దుష్ప్రచారం చేయడాన్ని మంత్రి తీవ్రంగా ఖండించారు. ఏం జరిగిందో.. తెలుసుకోకుండానే కావాలనే తనపై బురదజల్లే ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఎక్కడ శవముంటే అక్కడ గద్దలా వాలి రాజకీయాలు చేయడం బీఆర్ఎస్ కు సిగ్గుచేటని ధ్వజమెత్తారు. గంట్రావ్‌పల్లి గ్రామంలో జరిగిన మల్లేష్ హత్యకు కూడా రాజకీయ రంగు పులిమారని, ఇప్పుడు శ్రీధర్ రెడ్డి హత్యను కూడా రాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ హత్యపై పోలీసులు నిష్పక్షపాతంగా దర్యాప్తు చేస్తున్నారని, విచారణలో అన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని, అప్పటి వరకు బీఆర్ఎస్ నాయకులు వేచి ఉండాలని సూచించారు. బీఆర్ఎస్ నీచ రాజకీయాలు పరాకాష్టకు చేరాయని, ఇకనైనా శవ రాజకీయాలను చేయడం మానుకోవాలని కేటీఆర్ కు మంత్రి జూపల్లి హితవుపలికారు.

# జూపల్లి ప్రమేయంతోనే బీఆర్ఎస్ నాయకుడి హత్య

- రేవంత్ రెడ్డి ఆయనను వెంటనే బర్తరఫ్ చేయాలి
- శ్రీధర్ రెడ్డి హత్యపై సిట్ లేదా జ్యుడీషియల్ విచారణ చేయాలి
- రాహుల్ గాంధీ చెప్పే మొహబ్బత్ కీ దుకాణ్ ఇదేనా?
- కొల్లాపూర్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**విశ్వంభర, కొల్లాపూర్ :** తెలంగాణలో లేని ఫ్యాక్షన్ సంస్కృతిని మంత్రి జూపల్లి కృష్ణారావు కొల్లాపూర్ ప్రాంతానికి తీసుకువచ్చారని... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనను వెంటనే బర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. చిన్నంబావి మండలం లక్ష్మీపల్లి గ్రామంలో హత్యకు గురైన పార్టీ నాయకుడు శ్రీధర్ రెడ్డి కుటుంబాన్ని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, పార్టీ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో కలిసి వెళ్లి ఆయన పరామర్శించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ... తమ పార్టీ నాయకుడి హత్యకు ప్రభుత్వం, మంత్రి జూపల్లి కృష్ణారావు బాధ్యత వహించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇది రెండో హత్య అని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ప్రజాపాలన కాదని... ప్రతీకార పాలన అని మండిపడ్డారు.

## నాలుగు నెలల్లో రెండు హత్యలు

'దారుణమైన హత్యకు ప్రధానంగా బాధ్యత తీసుకోవాల్సింది ప్రభుత్వమే. తెలంగాణలో ఎక్కడాలేని ఫ్యాక్షన్ సంస్కృతిని ఈ మంత్రి (జూపల్లి) కొల్లాపూర్‌కు తీసుకువచ్చారు. జనవరిలో మల్లేశ్ యాదవ్ మృతికి, ఈరోజు శ్రీధర్ రెడ్డి మృతికి జూపల్లి కారణమయ్యారు. ఒకటే నియోజకవర్గంలో నాలుగు నెలల వ్యవధిలో రెండు హత్యలు జరిగాయంటే మంత్రి ప్రోద్బలం... ప్రమేయం లేకుండా ఆయన అనుచరులు ఇంత దారుణానికి తెగబడరు. రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే మంత్రిని బర్తరఫ్ చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి. మాకు స్థానికంగా ఉండే పోలీస్ వ్యవస్థపై నమ్మకం లేదు. సిట్‌ను ఏర్పాటు చేయాలి లేదా జ్యుడీషియల్ విచారణ జరిపించాలి. ఈ హత్యలో ప్రభుత్వం, మంత్రి పాత్ర లేకుంటే నిష్పక్షపాతంగా విచారణ జరిగేందుకు సహకరించాల'ని డిమాండ్ చేశారు.

### పేరు మాత్రమే ప్రజాపాలన... కానీ ప్రతీకారమే..

కొల్లాపూర్‌లోని గ్రామీణ ప్రాంతాల్లో దాడులకు పాల్పడుతున్నారంటూ గతంలోనే తమ పార్టీ నేతలు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, గువ్వల బాలరాజులు డీజీపీని కలిసి ఫిర్యాదు చేశారన్నారు. పోలీస్ యం త్రాంగం ప్రేక్షక పాత్ర పోషిస్తోందని ఆరోపించారు. స్థానిక ఎస్పైని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పేరు మాత్రమే ప్రజాపాలన... కానీ ప్రతీకారంతో మాత్రమే బ్రతుకుతాం... దాడులు చేస్తామని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు భావిస్తే మూరత్వమే అవుతుందన్నారు. ఇదే దాడుల సంస్కృతి కొనసాగితే మా వారిని నియంత్రించే పరిస్థితి కూడా మాకు ఉండదని హెచ్చరిం చారు. కాబట్టి తెలంగా ణలో దాడుల సంస్కృతికి అడ్డుకట్ట వేయాలన్నారు. లక్ష్మీపల్లిని అవసరమైతే కల్లోల ప్రాంతం గా ప్రకటించాలన్నారు.

### రాహుల్ గాంధీ చెబుతుంది ఇదేనా..?

ఇలాంటి ఘటనలు ఎక్కడ జరిగినా వేలసంఖ్యలో వెళ్లి మంత్రుల ఇళ్లు ముట్టడిస్తామని హెచ్చరించారు. రాహుల్ గాంధీ చెబుతున్న మొహబ్బత్ కీ దుకాణ్ ఇదేనా? దాడులే మీ సంస్కృతా? అని నిలదీశారు. హత్యలు, ప్రతిపక్ష నాయకులపై దాడులు ఏమిటన్నారు. మాకు ఓపిక నశిస్తే.. అప్పుడు పూర్తి బాధ్యత ప్రభుత్వం, రేవంత్ రెడ్డి తీసుకోవాలన్నారు. ఇలాంటి సంస్కృతికి తెరదించుదామని పిలుపునిచ్చారు. శ్రీధర్ రెడ్డి కుటుంబానికి తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు.



# వైభవంగా నల్లపోచమ్మ వార్షికోత్సవం

**హాజరైన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్**

**విశ్వంభర, అంబర్ పేట మే 23 :** నియోజకవర్గం నల్లకుంట డివిజన్ నరసింహ బస్తిలో గురువారం నల్లపోచమ్మ 13వ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కార్యక్రమానికి ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నల్ల పోచమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ సందర్భంగా అమ్మవారికి విశేష అభిషేకం, అలంకరణ, కుంకుమార్చన నిర్వహించారు. కార్యక్ర మంలో బస్తీ వాసులు, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# సోనియా గాంధీని విమర్శిస్తే ఊరుకోం..

**ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి హెచ్చరిక**



**విశ్వంభర, హైదరాబాద్ మే 23 :** గురువారం గాంధీ భవన్ పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. మాజీ మంత్రి హరీష్ రావు గతలంతో కుటుంబ సమేతంగా సోనియా గాంధీ నివాసానికి వెళ్లి కాళ్ళు మొక్కి వచ్చాని, తెలంగాణ దశాబ్ది ఉత్సవాలకు సోనియా గాంధీని ఆహ్వానించడాన్ని ఆయన తప్పుపట్టడం హరీష్ రావు మతి లేనితనమని ఎద్దేవ చేశారు. సోనియా గాంధీతోని ప్రత్యేక రాష్ట్రం సాకారమైన విషయాని గుర్తుపెట్టుకోవాలన్నారు. రాష్ట్రాన్ని అదోగతి పాలు చేసి జీతాలు ఇవ్వలేని దుస్థితికి తీసుకెళ్లింది బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. మొదటి తేదీన ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వనిదన్నారు. సోనియా గాంధీని తెలంగాణ ప్రజలు దేవతగా ఆరాదిస్తున్నారని, భవిష్యత్‌లో ఆమెను విమర్శిస్తే ఊరుకోమని హెచ్చరించారు. తెలంగాణ వ్యతిరేకులకు విందులు ఏర్పాటు చేసి మంత్రివర్గంలోకి తీసుకున్న ఘనత బీఆర్ఎస్‌ది అన్నారు. బీజేపీ సుష్మా స్వరాజ్ కూడా తెలంగాణ ఏర్పాటులో సోనియా గాంధీ గారిని కొనియాడాని గుర్తు చేశారు. బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి తన ఉనికి కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. దానిలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం మీద బట్టకాల్చి మీద వేస్తున్నారని అన్నారు. గతంలో కేసీఆర్ వరి వేస్తే ఉరి అన్నారని, ప్రధాని ఇంటి ముందు వరి ధాన్యం కుమ్మరిస్తాం కొనుగోలు చేయకపోతే అని కేసీఆర్ చెప్పి.. కేంద్ర మంత్రులను కలవకుండా.. తెలంగాణ భవన్ లో తూతూమంత్రంగా దీక్ష చేశారని, రైతు వ్యతిరేక చట్టాలకు మద్దతు ఇచ్చారని విమర్శించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం సన్న వడ్లతోపాటు దొడ్డు వడ్లకు కూడా రూ.500 బోనస్ ఇవ్వన్నుట్లు తెలిపారు. ఎక్కడా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు దొడ్డు వడ్లకు బోనస్ ఇవ్వమని చెప్పలేదన్నారు.

# ప్రొఫెసర్ల వేధింపులతో జూనియర్ డాక్టర్ సూసైడ్



**విశ్వంభర, ఉత్తర ప్రదేశ్ :** ప్రొఫెసర్ల వేధింపులతో ఓ జూనియర్ డాక్టర్ నిండు ప్రాణాలను బలితీసుకున్న ఘటన ఉత్తరాఖండ్‌లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ఓ ప్రైవేట్ మెడికల్ కాలేజీ, హాస్పిటల్‌లో ట్రైనింగ్ తీసుకుంటున్న జూనియర్ డాక్టర్ దివేష్ గార్గ్ హాస్టల్ గదిలో ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే.. ఒక ప్రొఫెసర్ తన కొడుకు థీసిస్‌ను రెండుసార్లు తిరస్కరించాడని.. ప్రొఫెసర్లు నిరంతరం వేధింపులకు పాల్పడటంతోనే ఆత్మహత్య చేసుకుని చనిపోయాడని మృతుడి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. డెహ్రాడూన్‌లోని శ్రీ గురురామ్ రాయ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్ సైన్సెస్‌లో డాక్టర్ దివేష్ గార్గ్ (26) పీడియాట్రిక్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. మే 17న తన హాస్టల్ గదిలో శవమై కనిపించాడు. ఈ ఘటనలో డాక్టర్ ఉత్కర్ష్‌పై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. గార్గ్ మరణానికి సంబంధించి సెక్షన్ 306 కింద పీడియాట్రిక్స్ విభాగం అధిపతి శర్మ, ప్రొఫెసర్లు ఆశిష్ సేథీ, బిందు అగర్వాల్ పై కేసు నమోదు చేశారు. తన కొడుకు అక్టోబర్ 2023లో కాలేజీలో చేరాడని.. కొన్ని రోజుల తర్వాత ఉత్కర్ష్ శర్మ, ఆశిష్ సేథీ, బిందు అగర్వాల్ మరియు మేనేజ్‌మెంట్ కమిటీ తన కొడుకును వేధించడం మొదలుపెట్టారని మృతుడి తండ్రి తెలిపాడు. 104-డిగ్రీల జ్వరంతో ఉన్న కూడా అతనిని 36 గంటల షిఫ్ట్‌లలో పని చేసేలా చేసారన్నాడు. ఆ విషయం తన కొడుకు తనతో చెప్పాడని తెలిపాడు. అంతేకాకుండా.. ఉత్కర్ష్ శర్మ తన థీసిస్‌ని రెండుసార్లు తిరస్కరించాడని, ఉత్తీర్ణత కోసం 5 లక్షల రూపాయలు డిమాండ్ చేశారని.. బిందు అగర్వాల్ తన కొడుకును మానసికంగా వేధించిందని మృతుడి తండ్రి ఆరోపించాడు.




# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**విశ్వంభర, హనుమకొండ మే 23 :** రైతులకు నకిలీ విత్తనాలను అమ్మితే కఠిన చర్యలు తప్పవని హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం హనుమకొండ కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వ్యవసాయ, పోలీస్ శాఖ అధికారులతో కలిసి విత్తన వ్యాపారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు.. నాణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలని, ఎవరైనా నకిలీ విత్తనాలను అమ్మినట్లయితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని వ్యాపారులను హెచ్చరించారు. జిల్లాలో నకిలీ విత్తనాల నియంత్రణకు టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేశామని, ఆ కమిటీ విస్తృత తనిఖీలను నిర్వహిస్తుందన్నారు. నాణ్యమైన విత్తనాలను నిర్దేశించిన ధరలకు మాత్రమే విక్రయించాలన్నారు. రైతులు కూడా నకిలీ విత్తనాలు కొని మోసపోకుండా తగినన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా పంటల సీజన్ కావడంతో పత్తి, మిరప లోనే నకిలీ విత్తనాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. నకిలీ విత్తనాల నియంత్రణకు వ్యవసాయ, పోలీస్ శాఖల అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. విత్తన సరఫరా నుంచి పండిన పంట సేకరించడం వరకు ప్రతీ విషయంలో రైతుల శ్రేయస్సు, సంక్షేమమే ధ్యేయంగా అధికారులు పనిచేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, సెంట్రల్ జోన్ డీసీపీ ఎంఎ బారీ, వ్యవసాయ శాఖ జేడీ రవీందర్ సింగ్, వ్యవసాయ, పోలీస్ శాఖల అధికారులతో పాటు విత్తన వ్యాపారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ దవాఖానలో అల్పాహారం పంపిణీ




**విశ్వంభర, నల్లగొండ మే 23 :** రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు నంద్యాల వీర బ్రహ్మానందరెడ్డి లయన్స్ క్లబ్ నల్గొండ ఎలైట్ ద్వారా పట్టణంలోని ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు వీర బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నిండు నూరేండ్లు ఆయురారోగ్యాలతో ఉండి మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఆస్పత్రిలో మీల్స్ ఆన్ వీల్స్ ద్వారా రోగులకు పంపిణీ చేస్తున్న అల్పాహారం నేటికీ 690 రోజులు చేరుకుందని కోఆర్డినేటర్ కోడేసతీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్ పర్సన్ గట్టుపల్లి అశోక్ రెడ్డి, మలయాల మల్లయ్య, ఉప్పల రవికుమార్, సైన్స్ క్లబ్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# మరోసారి బెంగుళూర్‌కు బాంబు బెదిరింపులు

**విశ్వంభర, బెంగుళూరు :** కర్ణాటక రాజధాని బెంగుళూర్ కు మరోసారి బాంబ్ బెదిరింపులు కలకలం రేపాయి. బెంగుళూర్ లోని ప్రముఖ హొటల్ ఒట్టేరా సహా మరో రెండింటికి బెదిరింపులు వచ్చాయి. ఆయా యాజమాన్యాలకు ఒక ఈ మెయిల్ నుంచి హోటళ్లు పేల్చివేస్తామంటూ హెచ్చరికలు రావడంతో వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే సమాచారం అందుకున్న భద్రతా బలగాలు రంగంలోకి దిగి తనిఖీలు ముమ్మరంగా చేపట్టాయి. వీటి సమీప ప్రాంతాల్లో భారీ స్థాయిలో పోలీసులను మోహరించారు. ఇంతవరకు ఎలాంటి అనుమానాస్పద వస్తువులను గుర్తించలేదని.. తనిఖీలు కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. గతంలోనూ బెంగళూరులోని 40కి పైగా పాఠశాలలకు బాంబు బెదిరింపులు రావడం కలకలం రేపింది.





# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

**ఏడుగురు నక్సల్స్ మృతి**

**విశ్వంభర, ఖమ్మం :** ఛత్తీస్ గఢ్‌లో మరోసారి భారీ ఎన్ కౌంటర్ జరిగింది. గత రెండు నెలల వ్యవధిలో ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన మూడో ఎన్ కౌంటర్ ఇది. ఈ ఎదురుకాల్పుల్లో ఏడుగురు నక్సల్స్ మృతి చెందారు. 12 మందికి పైగా మావోయిస్టులు గాయపడినట్టు తెలుస్తోంది. దండకారణ్యంలో మావోయిస్టులు కీలక సమావేశం నిర్వహిస్తున్నారన్న సమాచారంతో భద్రతా బలగాలు రంగంలోకి దిగాయి. దంతేవాడ-బీజాపూర్ సరిహద్దుల్లో 800మంది భద్రతా బలగాలు కూంబింగ్ చేస్తుండగా, మావోలు కాల్పులు జరిపారు. భద్రతా బలగాలు కూడా దీటుగా స్పందించి ఎదురు కాల్పులతో బదులిచ్చాయి. ఉదయం మొదలైన ఈ ఎన్ కౌంటర్ ఇప్పటికీ కొనసాగుతున్నట్టు తెలుస్తోంది. కాగా, పారిపోయే ప్రయత్నంలో ఉన్న పలువురు మావోయిస్టులను భద్రతా బలగాలు అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం.



ఢిల్లీ నార్త్ ఈస్ట్ పార్లమెంట్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కన్హయ్య కుమార్, ఎన్ఎస్ యూఐ జాతీయ అధ్యక్షుడు వరుణ్ చౌదరిలను ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్ గాంధీ సభ ప్రాంగణం లో కలిసిన ఎమ్మెల్సీ, ఎన్ఎస్ యూఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూర్ వెంకట్.

# 9 చోట్ల ఈవీఎంల ధ్వంసమైనా చర్యలేవి

## వైసీపీ నేత అనిల్



**విశ్వంభర, మాచర్ల :** ఎన్నికల్లో నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన ఎన్నికల కమిషన్ అల్లర్లపై చర్యలు తీసుకోలేదని వైసీపీ నేత అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. టీడీపీ నేతలు సత్య హరిచంద్రులు అన్నట్లు ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తోందని ఆయన మండిపడ్డారు. మాచర్లలో జరిగిన అల్లర్లపై ఎన్నికల కమిషన్ ఎందుకు మౌనంగా ఉందో చెప్పాలని డిమాండ్ చేశారు. మాచర్ల నియోజకవర్గంలో అధికారులను మార్చిన తరువాత అల్లర్లు జరిగాయని అనిల్ ఆరోపించారు. అల్లర్లు జరిగే అవకాశం ఉందని పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ముందు నుంచి లేఖలు రాస్తూనే ఉన్నారని అన్నారు. అయినా ఈసీ పట్టించుకోలేదని విమర్శించారు. టీడీపీ రిగ్గింగ్ లకు పాల్పడిందని అనిల్ కుమార్ ఆరోపించారు. కర్లగుంట, కేపి గూడెంలో ఇద్దరు డీఎస్పీలను మాత్రమే ఎందుకు పెట్టారని నిలదీశారు. రిగ్గింగ్ జరుగుతుందని ఎస్సీలు, ఎస్టీలు, బీసీలపై దాడులు జరుగుతున్నాయని ఎస్పీకి ఫోన్ చేసినా పట్టించుకోలేదని అన్నారు. ఏపీలో ఏకంగా 9 ఈవీఎంలు ధ్వంసమైతే పిన్నెల్లి మాత్రమే ఎందుకు బయటకు వచ్చిందని అనిల్ ప్రశ్నించారు. మిగిలిన 8 ఈవీఎంల పరిస్థితి ఏంటని నిలదీశారు. టీడీపీ రిగ్గింగ్ చేస్తున్న చోట ఎస్పీ సహకారం అందించాడని ఆరోపించారు. రిగ్గింగ్‌పై ఎస్పీ స్పందించలేదని పిన్నెల్లి వెళ్లి అడ్డుకున్నారని అన్నారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కొడుకు తల పగలకొట్టినా పోలీసుల్లో స్పందన లేదు కానీ.. పిన్నెల్లిని వెంటాడటానికి మాత్రం పోలీసులు ముందున్నారని మండిపడ్డారు. ఒక సామాజిక వర్గం అధికారులను అడ్డం పెట్టుకొని రిగ్గింగ్ చేశారని.. లావు కృష్ణ దేవారాయులు కూడా రిగ్గింగ్ కు పాల్పడ్డాడని అనిల్ కుమార్ యాదవ్ ఆరోపించారు.

# వైసీపీ ఎమ్మెల్యే కొడాలి నానికి అస్వస్థత



**విశ్వంభర, విజయవాడ:** గుడివాడ వైసీపీ ఎమ్మెల్యే కొడాలి నాని అస్వస్థతకు గురయ్యారు. గురువారం నాని స్వగృహంలో నందివాడ మండల వైసీపీ నాయకులతో మాట్లాడుతూ.. సోఫాలోనే ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. దీంతో అప్రమత్తమైన నేతలు, గన్‌మెన్లు వైద్యులకు సమాచారం అందించారు. ప్రథమ చికిత్స చేసిన అనంతరం కొడాలి నానికి వైద్యులు సెలైన్లు ఎక్కిస్తున్నారు. అయితే, నాని అతిగా ఆలోచించడంతోనే ఆరోగ్య సమస్యలు తలెత్తాయని అన్నారు. తగు జాగ్రత్తలు తీసుకోవాలని గన్‌మెన్లు, కుటుంబ సభ్యులకు వైద్యులు సూచించారు. కాగా, విషయం తెలుసుకున్న నాని కుటుంబ సభ్యులు హైదరాబాద్ నుంచి హుటాహుటిన గుడివాడకు బయల్దేరి వెళ్లినట్లు సమాచారం.



# మాజీ సైనికుల సమస్యలను పరిష్కరించాలి

## ముఖ్యమంత్రికి రాష్ట్ర మాజీ సైనికుల సంక్షేమ సంఘం వినతి

**విశ్వంభర, హైదరాబాద్ మే 23 :** మాజీ సైనికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర మాజీ సైనికుల సంక్షేమ సంఘం సభ్యులు కలిశారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో మాజీ సైనికులను, వారి సమస్యలను నిర్లక్ష్యం చేశారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో నైనా తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 8 డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని ముఖ్యమంత్రికి అందించారు. మాజీ సైనికుల డిమాండ్స్ పై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి సమస్యలపై త్వరితగతిన పరిష్కార మార్గం చూపుతామని భరోసా కల్పించారని సంఘ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంగరాజు, భీమన్న, అడ్వైసర్ హకీం పాల్గొన్నారు.

# కేజ్రీవాల్ ఎంపీ స్వాతి మలివాల్‌కు మద్దతు ఇవ్వాలి : నిర్భయ తల్లి



**విశ్వంభర, ఢిల్లీ :** ఢిల్లీ మహిళా కమిషన్ చీఫ్‌గా మలివాల్ మహిళల హక్కుల కోసం పోరాడారు.. అలాంటి ఆమెకు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మద్దతు ఇవ్వాలని కేజ్రీవాల్‌కు నిర్భయ తల్లి ఆశాదేవి విజ్ఞప్తి చేశారు. ఆప్ ఎంపీ స్వాతి మలివాల్‌కు మద్దతుగా 2012 ఢిల్లీ గ్యాంగ్ రేప్ బాధితురాలు,ఆశాదేవి స్పందించారు. ప్రముఖ మీడియాతో మాట్లాడిన ఆమె నిర్భయ కేసులో ప్రజల ఆగ్రహం, ఆగ్రహాన్ని తట్టిలేపుతూ ఢిల్లీలో ఆప్ అధికారంలోకి వచ్చింది. అలాంటి పార్టీలోని ఎంపీ స్వాతి మలివాల్ సురక్షితంగా లేకుంటే, సాధారణ మహిళ ఆప్ నుంచి ఏమి ఆశిస్తుంది, కాబట్టి కేజ్రీవాల్ తన ఎంపీకి మద్దతు ఇవ్వాలి. మహిళల సంక్షేమం కోసం స్వాతి 8 సంవత్సరాలుగా కేజ్రీవాల్‌తో అనుబంధం కలిగి ఉన్నారు. ఆమె వల్ల చాలా మంది మహిళలు సహాయం పొందారు. ఇది నాకు వ్యక్తిగతంగా తెలుసు. సీఎం చర్యలు తీసుకుని స్వాతి మలివాల్‌కు న్యాయం చేయాలని ఆమె పేర్కొన్నారు. కేజ్రీవాల్ తనను తాను ఢిల్లీ ప్రజల సోదరుడు, కొడుకు అని అంటారు, దానిని దృష్టిలో ఉంచుకుని, ఆయన మాట్లాడాలి. స్వాతి మాలివాల్‌పై దాడికి పాల్పడిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆశాదేవి అన్నారు. నిర్భయ తల్లి ఆశాదేవి మద్దతుకు స్పందించిన స్వాతి మాలివాల్, ఆమె సపోర్ట్‌కు ధన్యవాదాలు తెలిపారు. నిర్భయ తల్లి దేశంలో న్యాయం కోసం సుదీర్ఘ పోరాటం చేసింది. పిల్లలపై అత్యాచారం చేసిన వారిని శిక్షించాలని నేను నిరాహార దీక్ష చేస్తున్నప్పుడు కూడా ఆమె నాకు మద్దతు ఇచ్చింది. ఈ రోజు, ఆమె నాకు మద్దతుగా నిలిచింది. ఇది నా హృదయాన్ని హత్తుకుందని స్వాతి మాలివాల్ అన్నారు.

# మెక్సికో ఎన్నికల ప్రచారంలో 9 మంది మృతి



**విశ్వంభర, మెక్సికో :** మెక్సికోలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన ఓ స్టేజీ కుప్పకూలి 9 మంది మృతి చెందగా.. మరో 50 మందికి పైగా గాయపడ్డారు. శాన్ పెడ్రో గార్జా గార్షియా పట్టణంలో సిటిజన్స్ మూవ్‌మెంట్ పార్టీ సభ్యులు బహిరంగ సభ కోసం స్టేజీ ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే ఆ ప్రాంతంలో భారీగా ఈదురు గాలులు రావడంతో స్టేజీ ఒక్క సారిగా కూలిపోయింది. అక్కడ ఏర్పాటు చేసిన లైట్లన్నీ కింద ఉన్న వారిపై పడిపోయాయి. దీంతో భయభ్రాంతులకు గురైన ప్రజలు ఒక్కసారిగా పరుగులు తీయడంతో తొక్కిలాట జరిగి 9 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 50 మందికి పైగా గాయపడ్డారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు సహాయక చర్యలు చేపట్టి క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనను న్యూవో లియోన్ గవర్నర్ శామ్యూల్ గార్సియా ధ్రువీకరించారు. ప్రమాదం పై విచారం వ్యక్తం చేశారు. గాయపడిన వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. తు-పాను కారణం గా ప్రజలు బయటకు వెళ్లొద్దని సూచించారు. అయితే సభా వేదికపై ఉన్న సిటిజెన్స్ మూవ్ మెంట్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి జార్జ్ అల్వారెజ్ మేనెజ్ సురక్షితంగా బయటప డ్డారు. ఈ ఘటన తర్వాత అన్ని ప్రచార కార్యకలాపాలను నిలిపివేస్తున్నానని, పరిస్థితిని పర్యవేక్షించడానికి రాష్ట్రంలోనే ఉంటానని అల్వారెజ్ చెప్పారు.

# పారిశుధ్య కార్మికురాలిపై ప్రభుత్వ అధికారి లైంగిక వేధింపులు

**విశ్వంభర, హైదరాబాద్:** ఓ ప్రభుత్వ అధికారి కామంతో కళ్లు మూసుకుపోయి బరితెగించాడు. ఒళ్లు మరిచి పారిశుధ్య కార్మికురాలిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. పైగా వీడియో రికార్డు చేసి బెదిరించి వేధింపులకు పాల్పడ్డాడు. ఈ ఘటన హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి జోనల్ కమిషనరేట్ పరిధి గాజుల రామారంలో జరిగింది. ఈ ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. గాజుల రామారంలో శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఓ అధికారి మున్సిపల్ కార్మికురాలిపై కన్నేశాడు. తాను చెప్పినట్లు వినాలని ఆమెను బెదిరించాడు. చెప్పినట్లు వినకుంటే విధి నిర్వహణలో ఇబ్బందులు పెట్టాడు. రోజూ పనికి వచ్చిన ఆమెను ఓ గదిలోకి తీసుకెళ్లి లైంగికంగా వేధించాడు. అంతటితో ఆగకుండా ఈ తతంగమంతా తన ఫోన్‌లో రికార్డు చేశాడు. ఈ క్రమంలో ఆ అధికారి లైంగిక వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. తోటి కార్మికుల ఫోన్‌లో కూడా వీడియోలు ప్రత్యక్షమయ్యాయి. అవన్నీ చూసిన కార్మికులు ఏంటని ప్రశ్నించారు. దీంతో ఎవరికి చెప్పొద్దంటూ ఒక్కొక్క కార్మికుడికి రూ.10వేల చొప్పున దాదాపు 14 మందికి డబ్బులు ఇచ్చి వారి నోరు మూయించాడు. కూకట్‌పల్లి మహిళా జోనల్ కమిషనర్ పరిధిలో ఇలాంటి ఘటన జరగడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ లైంగిక వేధింపుల వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నా జీహెచ్ఎంసీ అధికారులు శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్ పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందని పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

# చిన్నారులను హోల్ సేల్‌గా అమ్మేస్తున్న మహిళా ఆర్ఎంపీ



**విశ్వంభర, హైదరాబాద్ :** ముక్కుపచ్చలారని చిన్నారిని అమ్మకానికి పెట్టిన ఘటన హైదరాబాద్‌లోని మేడిపల్లిలో చోటు చేసుకుంది. అయితే పోలీసులు ఆ చిన్నారిని కాపాడి శిశువిహార్‌కు అప్పగించారు. పీర్జాదిగూడ పరిధిలోని రామకృష్ణనగర్‌లో శోభారాణి మహిళ ఆర్ఎంపీగా పనిచేస్తుంది. పిల్లలు అవసరమైన వారికి రూ.4 లక్షలకు చిన్నారిని ఇస్తానని హామీ ఇచ్చింది. ఈ ఆఫర్‌ను అందుకోవడానికి ఓ పార్టీ వచ్చి పదివేలు అడ్వాన్స్ కూడా ఇచ్చింది. పేమెంట్ మొత్తం ఇచ్చి చిన్నారిని తీసుకొని వెళ్లడానికి ఆ పార్టీ బుధవారం వచ్చింది. ఆ టైంలో పోలీసులు రెడ్ హ్యాండెండ్‌గా పట్టుకున్నారు. శోభారాణితో పాటు.. ఆమెకు సహకరించిన మరో ఇద్దరు మహిళలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చిన్నారిని శిశువిహార్ అధికారులకు అప్పగించారు. గత కొంతకాలంగా చిన్నారులను విక్రయిస్తూ శోభారాణి సొమ్ము చేసుకుంటుంది. దీనిపై పక్కా సమాచారం ఉన్న ఎన్జీవో ప్రతినిధులు ఆమెపై నిఘా పెట్టి పిల్లలు కావాలని ఆమెను నమ్మించి స్టింగ్ ఆపరేషన్ చేశారు. ఎన్జీవో ప్రతినిధులే డబ్బు ఇచ్చి చిన్నారిని తీసుకుంటున్న సమయంలో పోలీసులు ఎంటర్ అయ్యి ఆమెను అదుపులోకి తీసుకున్నారు. అయితే.. శోభారాణి ఎప్పటి నుంచి పిల్లలను అమ్ముతుంది? ఎంతమంది పిల్లలను విక్రయించింది? అసలు పిల్లలను ఎక్కడ నుంచి తీసుకొని వస్తుంది అనేదానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. బుధవారం విక్రయానికి పెట్టిన చిన్నారి తల్లిదండ్రులు ఎవరు..? అదేది తేలాల్సి ఉంది. ప్రస్తుతం శోభారాణితో పాటు ఆమెకు సహకరించిన షేక్ సలీంపాషా, చింత స్వప్న పోలీసుల అదుపులో ఉన్నారు.



# ఘనంగా అనంత పద్మనాభ కళ్యాణం

## హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్

**విశ్వంభర, షాద్ నగర్ మే 23:** నియోకవర్గంలోని కొత్తూరు మండలం పెంజర్ల గ్రామంలో అంగరంగ వైభవంగా శ్రీ అనంత పద్మనాభ స్వామి కళ్యాణం మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ లు కళ్యాణానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్యామ్ సుంధర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ అనిత రెడ్డి, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, షాద్ నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, ఎంపీపీ మధుసూదన్ రెడ్డి, సుదర్శన్ గౌడ్ పాల్గొన్నారు.

# రోడ్లపై నీటి కుంటలు.. మహిళ వినూత్న నిరసన



**విశ్వంభర, నాగోల్ :** హైదరాబాద్‌లో చిన్న వర్షానికే రహదారులన్నీ జలమయం అవుతున్నాయి. కొన్నిచోట్ల నడి రోడ్డుపై నీటి కుంటలు ఏర్పడుతున్నాయి. దీంతో వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయితే, గత రెండు రోజులుగా కురిసిన చిన్న వర్షానికే నాగోల్‌లోని ఆనంద్ నగర్‌లో రోడ్ల దుస్థితి దారుణంగా తయారైంది. అడుగడుగున గుంతలుండటంతో ఆ ప్రాంతమంతా బురదమయమైంది. దీంతో అక్కడి కాలనీ వాసులంతా నడి రోడ్డుపై నిరసనకు దిగారు. అయితే, అందులో ఒక మహిళ మరొక్క అడుగు ముందుకేసి రోడ్డు దుస్థితి బాగాలేదనీ.. ఆనంద్ నగర్‌లో రోడ్లు పాడైపోయిన ఎవరూ పట్టించుకోవడంలేదని.. రోడ్డు మీద ఉన్న నీటి కుంటలోకి దిగి నిరసన తెలిపింది. ఇది గమనించిన ట్రాఫిక్ పోలీసులు ఆమెకు నచ్చజెప్పేందుకు ప్రయత్నించారు. కాగా, దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.

# రాశి ఫలాలు



– మాధవశేషు స్వామి, వాస్తు, జ్యోతిష్యం పురోహిత్, సెల్: 9059308808

**19-05-2024 నుండి 25-05-2024 వరకు**

**మేష రాశి :** ఈ వరం విశేషంగా ఉన్నదని చెప్పవచ్చు. కార్య ఆటంకాలు కలిగిననూ సంపూర్ణంగా పనులు పూర్తి చేయుదురు. ఆర్థిక విషయాలలో సంతోషంగా ఉంటారు.

**వృషభ రాశి :** రాజ యోగంగా ఉన్నది. వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. చేసే కృషి ఫలిస్తుంది. ఆర్థిక విషయాలు కొంత చికాకు కల్గిననూ వారం చివరన పూర్తి అవుతాయి. సోదర, బంధు వర్గము నుండి విశేష సహకారం అందుకొందురు.

**మిథున :** శ్రమ చేత ఫలితాన్ని సాధించగలరు. కుతుమ్బామున మాట విలువ తగ్గుతుంది. ఆర్థిక విషయాలు చికాకు కల్గిస్తాయి. కోర్టు, శత్రు కార్యాలు పరిష్కారం అగును.

**కర్కాటక :** గడ్డుకలంగా ఉన్నది. కోరుకున్న పనులు అవ్వక తీవ్ర నిరాశతో ఉంటారు. ఏ పని చేసిననూ ఒకటికి రెండు సార్లు తిరగవలసి వచ్చును. వాహనం నడుపుటలో జాగ్రత్త అవసరం.

**సింహరాశి :** సామాన్యంగా ఉన్ననూ అనుకున్న కోర్కెలను తీర్చుకుంటారు. కుటుంబ ఆర్థిక విషయాలు మెరుగుపడి సంతోషంగా ఉంటారు. కీర్తి ప్రతిష్ఠలు ఏర్పడుతాయి. శారీరక శ్రమ అధికముగా చేయటం వల్ల శిరోవ్యాధి అధికమగును.

**కన్యారాశి :** ఏ విషయం ఎలా ఉన్ననూ ఆరోగ్య విషయంలో తగిన శ్రద్ధను తీసుకొని జీవనాన్ని సాగించవలెను. శారీరకంగా ఎక్కువ కష్టాన్ని అనుభవించ వలసి వస్తుంది. ఆర్థిక విషయాలు సామాన్యంగా ఉండును. సంతానం ద్వారా ధన నష్టం కల్గును.

**తులరాశి :** అనుకునంగా ఉన్నది. నూతన ప్రయత్నాలు ఫలించును. గతంలో ఉద్యోగం లేనివారికి ఈ వరం ఉద్యోగం లభించును. పుత్ర సంతానం వలన ప్రగతిని సాధిస్తారు. భాగస్వామ్య వ్యాపారాలు లాభసాటిగా నిర్వహిస్తారు.

**వృశ్చికరాశి :** సామాన్యంగా ఉన్నదని చెప్పొచ్చు. నూతన వస్తు కొనుగోలు చేస్తారు. భార్య వలన మాట పట్టింపులు ఏర్పడి ఎడబాటు కల్గును. అభివృద్ధిలో ఆటంకాలు ఉన్ననూ అందరి మన్ననలతో ముందుకు సాగుతారు.

**ధనుస్సురాశి :** విశేష యోగావంతంగా ఉండును. తలచిన వెంటనే పనులు పూర్తి చేయుదురు. విదేశీ ప్రయాణాలు లభిస్తాయి. ఆర్థిక పరిస్థితి యోగావంతంగా ఉండును. భాగస్వామ్య వ్యాపారాలు సొంత నిర్ణయంతో చేసుకొనుట మంచిది.

**మకరరాశి :** సానుకూలంగా ఉన్నది. కొత్త వ్యాపారానికి ఆలోచిస్తారు. భార్య అనారోగ్యం మెరుగుపడును. ఆకస్మిక ప్రయాణం చేయుదురు. దాచిన కాగితాలు, డబ్బు మర్చిపోదురు. బంధు వర్గం వారితో జాగ్రత అవసరం. విరోధం ఏర్పడును.

**కుంభరాశి :** వ్యాపారాభివృద్ధి కల్గును. శరీరం అలసట ఉండును. కుటుంబ, ఆర్థికంగా అలోచించి ముందుకు సాగుతారు. పుత్ర సంతానం అభివృద్ధి ఎక్కువగా ఉండును. ఈ వారం స్నేహితులకు డబ్బులు బదులు ఇచ్చినచో తిరిగి రావు.

**మీనరాశి :** సామాన్యంగా ఉన్నది. ఆలోచనలు లేక కొంత అనిశ్చితిని కలిగి ఉంటారు. నిలకడ లేని తనము ఎక్కువగా ఉండును. కుటుంబ ఆర్థిక విషయాలు చికాకులు కల్గిన్చిననూ నిదానంగా శుభంగా పూర్తి అగును. నిద్రలేమి అధికమగును.



## నందమూరి మోక్షజ్ఞ సినీ ఎంట్రీకి డేట్ ఫిక్స్

**విశ్వంభర, సినిమా :** సినీ ఇండస్ట్రీలో వారసుల ఎంట్రీ కోసం ఫ్యాన్స్ ఈగర్‌గా వెయిట్ చేస్తూ ఉంటారు. పైగా స్టార్ హీరోల పిల్లల కోసం మరి ఎక్కువ ఎదురు చూస్తూ ఉంటారు. మన టాలీవుడ్‌లో అయితే ఈ ట్రెండ్ మరీ ఎక్కువ ఉంటుంది. కొన్ని దశాబ్దలు ఇండస్ట్రీని ఏలిన చిరంజీవి, నాగార్జున, బాలకృష్ణ, వెంకటేష్ వారసులు కోసం ఫ్యాన్స్ చాలా ఏళ్లు ఎదురు చూశారు. చిరంజీవి తర్వాత వారసుడి రామ్ చరణ్ వచ్చి గ్లోబల్ హీరోగా ఎదిగిపోయాడు. ఇక, నాగార్జున తర్వాత నాగచైతన్య, అఖిల్ కూడా ఎప్పుడో ఎంట్రీ ఇచ్చి సొంత ఇమేజ్ క్రియేట్ చేసుకున్నారు. వెంకటేష్ కొడుకులు లేరు కాబట్టి.. రానానే వారసుడిగా ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఇక మిగిలింది బాలయ్య వారసుడు మోక్షజ్ఞ . చిరంజీవితో సమానంగా ఇమేజ్ సొంతం చేసుకున్న బాలకృష్ణ వారసుడికి ఎంట్రీ ఇవ్వడంలో బాగా లేట్ చేశారు. కానీ.. ఫ్యాన్స్ నుంచి రిక్వెస్టులు వస్తూనే ఉన్నాయి. చాలా ఏళ్లగా మోక్షజ్ఞ సినీ ఎంట్రీకి సంబంధించిన వార్తలెన్నో వైరల్ అవుతూనే ఉన్నాయి. కానీ.. ఒక్కటి కూడా నిజం కాలేదు. బాలయ్యను దీనిపై అడిగితే.. ఇదిగో.. అదిగో అంటున్నారు. అయితే.. మరోసారి మోక్షజ్ఞ సినీ ఎంట్రీ ఈ ఏడాదిలోనే జరిపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం కథను ఎంచుకునే పనిలో మోక్షజ్ఞ ఉన్నాడని టాక్ నడుస్తోంది. స్టోరీ ఫైనల్ అవ్వగానే వెంటనే షూటింగ్ ప్రారంభం కానుందని ఫిలింనగర్ టాక్. దీంతో ఈ విషయం బయటకు రావడంతో మోక్షజ్ఞ మొదటి సినిమా ఏ డైరెక్టర్, ఏ హీరోయి-న్‌తో చేస్తారనే చర్చ సోషల్ మీడియాలో మొదలెట్టారు నెటిజన్లు. అయితే బాలయ్యకు వరుసగా సూపర్ హిట్స్ ఇచ్చిన బోయపాటి శ్రీను డైరెక్షన్‌లోనే మోక్షజ్ఞ ఫస్ట్ సినిమా రాబోతున్నట్లు వార్తలు వైరల్ అవుతున్నాయి. ఇందులో నిజమెంత తెలియాల్సి ఉంది.

### వాళ్ళను బాధ పెట్టడం ఇష్టంలేకే

## పెళ్లి చేసుకోవడం లేదు : ప్రభాస్



విశ్వంభర, సినిమా : పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ పెళ్ళికి రెడీ అయినట్లు గత ఏడాది నుంచి వార్తలు వస్తూనే ఉన్నాయి. ప్రభాస్ పెద్దమ్మ కూడా ఆ మధ్య ఇదే చెప్పారు. దీంతో డార్లింగ్ మ్యారేజ్‌కు సంబంధించి ఎప్పుడెప్పుడు గుడ్‌న్యూస్ వస్తుందా? అని ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. అయితే 'కల్కి' స్పెషల్ ఈవెంట్‌లో యాంకర్ సుమ ప్రభాస్‌ను ఆటపట్టించింది. మొన్నెప్పుడో స్పెషల్ వ్యక్తి వస్తుందని అనగానే.. ఎంత మంది అమ్మాయిల గుండెలు పగిలిపోయాయో తెలుసా? అని సుమ అనగానే.. ప్రభాస్, ఆ అమ్మాయిల కోసమే పెళ్లి చేసుకోలేదని చెప్పాడు. అమ్మాయిలందరినీ బాధ పెట్టడం ఇష్టం లేకే పెళ్లి చేసుకోవడం లేదని సుమకు ఫన్నీగా ఆన్సర్ ఇచ్చాడు. కాగా, ప్రభాస్ చేసిన ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

## హేమపై చర్యలు తీసుకుంటాం : కరాటే కళ్యాణి



**విశ్వంభర, సినిమా :** బెంగళూరు రేవ్ పార్టీ వ్యవహారం టాలీవుడ్‌ను కుదిపేస్తోంది. టాలీవుడ్‌కు చెందిన అనేకమంది నటీనటులు ఈ రేవ్ పార్టీలో పాల్గొన్నట్లు, వారు డ్రగ్స్ కూడా తీసుకున్నట్లు ఇప్పటికే నిర్ధారణ అయింది. ప్రస్తుతం వీరంతా పోలీసుల అదుపులో ఉన్నారు. తాజాగా.. ఈ కేసుపై ప్రముఖ నటి కరాటే కల్యాణి కీలక వ్యాఖ్యలు చేశారు. టాలీవుడ్‌లో డ్రగ్స్ కేసులు నమోదు కావడం బాధాకరం అన్నారు. డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధారణ అయిన హేమ 'మా అసోసియేషన్' సభ్యత్వాన్ని తొలగిస్తామని కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం మా అధ్యక్షుడు మంచు విష్ణు ఫ్రాన్స్‌లో ఉన్నారని అన్నారు. కెన్స్ ఫిలిం ఫెస్టివల్ 2024లో కన్నప్ప చిత్రం ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నారని చెప్పారు. మంచు విష్ణు హైదరాబాద్ రాగానే హేమ పై చర్యలు తీసుకునేలా ప్రయత్నం చేస్తామని వెల్లడించారు. కాగా, ఈ రేవ్ పార్టీ హైదరాబాద్‌కు చెందిన గోపాల్ రెడ్డి ఫామ్‌హౌజ్‌లో జరిగిన విషయం తెలిసిందే. పార్టీలో డ్రగ్స్, కొకైన్ వంటి మాదక ద్రవ్యాలు లభ్యమవ్వగా.. తెలుగు రాష్ట్రాలకు చెందినవారే ఎక్కువగా హాజరైనట్లుగా తేల్చారు.

## 'మంజుమ్మల్ బాయ్స్'కు ఇళయరాజా లీగల్ నోటీసులు

**విశ్వంభర, సినిమా:** సినీ ఇండస్ట్రీలో ఈ మధ్య కాలంలో కాపీలు ఎక్కువగా కొడుతున్నారు. సినిమాలో కొన్ని సీన్లు లేదా కొన్ని డైలాగ్స్ లేదా కొన్ని పాటలు, కొన్ని యాక్షన్ సన్నివేశాలు ఇలా ప్రతీది ఏదో ఒక విధంగా కాపీ చేస్తుంటారు. ఇటీవలే దర్శకుడు కొరటాల శివ శ్రీమంతుడు సినిమాను కాపీ చేశాడని కోర్టులో కేసు నడిచిన విషయం తెలిసిందే. తాజాగా తమిళ సంగీత దర్శకుడు ఇళయరాజా తన పాటను కాపీ చేశారని ఓ నిర్మాణ సంస్థకు నోటీసులు పంపించారు.బ వివరాల్లోకి వెళ్లితే.. 'మంజుమ్మల్ బాయ్స్' మూవీలో మీరెలా వాడుకుంటారు. ఆడుకుంటున్న ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ కమల్ హాసన్ హీరోగా 'గుణ' పేరుతో వచ్చిన మూవీలో ఉన్న పాటను 'మంజుమ్మల్ బాయ్స్' వాడుకున్నారు. తన అనుమతి తీసుకోకుండా ఎలా వాడుకుంటారంటూ నిర్మాణ సంస్థకు మ్యూజిక్ డైరెక్టర్ ఇళయారాజా నోటీసులు పంపారు. ప్రస్తుతం ఈ విషయం సోషల్ మీడియాలో తెగ వైరల్ కావడం గమనార్హం.





## ఐపీఎల్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన దినేశ్ కార్తీక్

**విశ్వంభర, స్పోర్ట్స్ :** రాయల్ ఛాలెంజర్స్ స్టార్ బ్యాటర్ దినేశ్ కార్తీక్ ఐపీఎల్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. రాజస్థాన్- ఆర్సీబీ మధ్య గురువారం జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్ అనంతరం డీకే తన నిర్ణయాన్ని వెల్లడించాడు. ఐపీఎల్‌లో తొలి సీజన్ నుంచే ఆడిన దినేశ్ ముంబయి ఇండియన్స్, గుజరాత్ లయన్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్, ఆర్సీబీ జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. 2013లో టైటిల్ సాధించిన ముంబయి జట్టులో దినేశ్ సభ్యుడు. కాగా, కెరీర్‌లో 257 మ్యాచ్‌లు ఆడిన డీకే 4842 పరుగులు చేశాడు. ఇందులో 22 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

## ఇండియా-పాకిస్థాన్ మ్యాచ్ టికెట్ ధర

# రూ.16లక్షలు?




**విశ్వంభర, స్పోర్ట్స్ :** మరికొన్ని రోజుల్లో టీ20 ప్రపంచకప్ మొదలవబోతోంది. అందులోనూ ఇండియా-పాకిస్థాన్ జట్లు తలపడబోతుండటం క్రికెట్ ప్రియులకు మరింత ఉత్కంఠను రేపుతోంది. అమెరికా, వెస్టిండీస్‌లలో జరుగుతున్న ఈ క్రికెట్ మ్యాచ్ లపై అభిమానుల్లో తీవ్ర ఆసక్తి కనిపిస్తోంది. ఈ క్రమంలో మ్యాచ్ ల టికెట్లు హాట్ కేకుల్లా అమ్ముడుపోతున్నాయి.

### స్టేడియంలో టికెట్ల రేట్లపై..

జూన్ 9వ తేదీన న్యూయార్క్ లోని నస్సౌ కౌంటీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఇండియాాపాకిస్థాన్ మ్యాచ్ జరగబోతోంది. అందులో డైమండ్ క్లాస్ సీట్లకు టికెట్ ధరను 20 వేల డాలర్లుగా నిర్ణయించారని ప్రచారం జరుగుతోంది. అంటే సుమారు రూ. 16.6 లక్షలు అన్నమాట. దీనిపై ఐపీఎల్ మాజీ చైర్మన్ లలిత్ మోదీ తీవ్రంగా మండిపడ్డారు. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ)ని తప్పుపడుతూ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

### ఐసీసీ తీరు క్రికెట్ కు నష్టం

"ఇండియా-పాకిస్థాన్ మ్యాచ్ కోసం డైమండ్ క్లబ్ కేటగిరీ ఒక్కో సీటుకు 20 వేల డాలర్ల రేటు పెట్టడం చూసి షాక్ అయ్యాను. అమెరికాలో టీ20 ప్రపంచకప్ ను నిర్వహిస్తున్నదే.. ఆటను మరింత విస్తరించడం, అభిమానులను అలరించడం కోసం. అంతే తప్ప అడ్డగోలు టికెట్ చార్జీలు పెట్టి లాభాలు ఆర్జించడం కోసం కాదు. మామూలు టికెట్ కోసం కూడా 2,750 డాలర్లు (సుమారు రూ. 2. 29 లక్షలు) ధర పెట్టడం దారుణం. ఇది ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ కాదు.. ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆఫ్ క్రూక్స్ (మోసగాళ్ల కౌన్సిల్)" అని లలిత్ మోదీ మండిపడ్డారు. దీనికి సంబంధించి రూపొందించిన కొన్ని ఫొటోలను 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

### టికెట్ రేట్లపై రాని స్పష్టత..

టీ20 ప్రపంచ కప్ మ్యాచ్ టికెట్ల ధరలపై ఐసీసీ ఇంకా ప్రకటన చేయలేదు. లలిత్ మోదీ చేసిన అధిక ధరల ఆరోపణలపైనా ఐసీసీ ఇంకా ఎలాంటి స్పందన తెలపలేదు.



### ఆర్సీబీ ఇజ్జత్ తీసిన

## అంబటి రాయుడు

**విశ్వంభర, స్పోర్ట్స్ :** ఆర్సీబీ ఇజ్జత్ తీశాడు అంబటి రాయుడు.. సంబరాలతో కప్పు గెలవలేరన్నాడు. ప్లేఆఫ్స్ లో రాజస్థాన్ పై ఓటమి అనంతరం ఆర్సిబికి సీఎస్కే మాజీ క్రికెటర్ అంబటి రాయుడు కౌంటర్ ఇచ్చారు. "ఫ్యాషన్, సెలబ్రేషన్స్ తో ట్రోఫీలు రావు. ప్లేఆఫ్స్ కు చేరితేనే టైటిల్లు వస్తాయనుకోవడం పొరపాటే అవుతుంది. టోర్నీలో అన్ని మ్యాచ్లు బాగా ఆడితేనే టైటిల్ కొడతారు. చెన్నైపై గెలిస్తేనే ఐపీఎల్ ట్రోఫీ గెలుస్తామనే భ్రమలో ఉండొద్దు" అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుతం రాయుడు కామెంట్స్ వైరల్ గా మారాయి. ఇక అటు ఎలిమినేటర్ లో ఆర్సిబి ఓటమిపై స్పందిస్తూ ఇంగ్లాండ్ క్రికెట్ దిగ్గజం కెవిన్ పీటర్సన్. కోహ్లీ ఐపిఎల్ ట్రాఫిక్ అర్హుడు అని, అతడు ఆర్సిబిని వీడాలని కోరారు. 'గతంలో చెప్పా మళ్లీ చెబుతున్నా గొప్ప ఆటగాళ్లు జట్లను వీడి కీర్తి గడించారు. కోహ్లీ ఈసారి ఆరెంజ్ క్యాప్ సాధించారు. అయినా జట్టు ఫెయిల్ అయింది. అతడు హోమ్ టీం ఢిల్లీలో చేరాలి' అని కేపీ అన్నారు. ఈ సీజన్ లో కోహ్లీ 741 రన్స్ తో టాప్ స్కోరర్ గా ఉన్న విషయం తెలిసిందే.

Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana.
Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com